

10లో...

# 19 నుండి జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణ ప్రారంభం

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 18, డిసెంబర్ 2022 16 పేజీలు











## దశాబ్దం గడిచినా తీరని..

# దామరచర్ల వ్యర్థ

2 లో..

దామరచర్ల, ప్రభాతవార్త : పారిశ్రామిక అభివృద్ధి... ఉపాధి కల్పన అంటూ కల్లబొల్లి మాటలతో కర్మాగారం నిర్మించి కోట్ల లాభాలను జేబులో వేసుకొని యాజమాన్యం అర్ధాంతరంగా ఉడాయించింది. దీంతో వేల టన్నుల విషపూరిత క్రోమైట్ వ్యర్థాలు గుట్టలుగా దామరచర్ల గుండెలపై రగులుతున్న కుంపటిలా మిగిల్చి వెళ్లిన దుస్థితి నెలకొంది. ఆదిలోనే అడ్డుకో వలసిన నియంత్రణ సంస్థలు కాసుల కక్కుర్తిలో యాజమాన్యానికి కొమ్ము కాసి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దశాబ్దకాలం గడిచినా నేటికీ ఆ విష పూరిత వ్యర్థాలను తొలగించడంపై ఏ మాత్రం పట్టింపులేకపోవడం దురదృష్ణకరం, ఇన్నేళ్లు గడిచినా వాటి దుష్పరిణామాలు వెంటాడుతూనే ఉన్నాయి.

- వేల టన్నులు పేరుకుపోయిన క్రోమియం వ్యర్థాల గుట్టలు
- పట్టించుకొనే నాధుడు కరువు

# ధనుర్మాసం పరమ పవిత్రం



2లో...

**జనవరి 14 వరకు కొనసాగనున్న ధనుర్మాస పూజలు**

**భక్తులతో పోటెత్తుతున్న ఆలయాలు**

అనంతగిరి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

సూర్యదేవుడు ధనస్సు రాశిలో ప్రవేశించడంతో మొదలై సంక్రాంతి ముందు రోజు భోగి పండుగ రోజు వరకు సూర్యుడు మకర రాశిలో ప్రవేశించేంత వరకు ఉండే మాసం ధనుర్మాసం. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబర్ 17వ తేదీన ప్రారంభమై జనవరి 14న ముగియనుంది. డిసెంబర్ 17వ తేదీ నుండి స్వామి వారికి నిర్వహించే సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై నివేదిస్తారు. ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. వైష్ణవులు ధనుర్మాస వ్రతానికి శ్రీకారం చుడతారు. విష్ణుమూర్తికి ప్రీతికరమైన మాసం ధనుర్మాసం. గోదాదేవి(ఆండాళ్) మార్గళి వ్రతం పేరుతో ధనుర్మాసమంతా విష్ణు వ్రతం చేపట్టి స్వామిని కీర్తించింది. ధనుస్సంక్రమణం రోజు స్నానాలు, పూజలు, జపాలు చేయడం మంచిది. సూర్యాలయాలు, వైష్ణవాలయాలు సందర్శించడం శుభప్రదం. విష్ణు ఆలయాల్లో ఉదయం పూట అర్చనలు చేసి నివేదనలు చేసి వాటిని పిల్లలకు పంచుతారు.



# పనులు చేసినా పైసలిస్తలేరు

## సర్పంచుల ఆవేదన

దేవరకొండ,17డిసెంబర్ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొద్దినెలలుగా గ్రామపంచాయతీలకు సక్రమంగా నిధులు విడుదల చేయకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేకపోతున్నామని వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం దేవరకొండ పట్టణంలో సర్పంచులు ఎంపిడి కార్యాలయం ఎదుట ధర్నా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పన, ఇతర పనులకోసం కేంద్రం, రాష్ట్రం సమానంగా ప్రతి గ్రామానికి జనాభా ప్రాతిపదికన ప్రతి నెల నిధులు మంజూరు చేయాల్సి ఉండగా, కేంద్రం 15వ ఆర్థిక సంఘం నుండి 8 నెలలుగా, రాష్ట్రం నుండి 5 నెలలుగా అందడం లేదని ఆరోపించారు. గ్రామ పంచాయతీ నిధుల నుండి ట్రాక్టర్‌కు నెలసరి

2లో...

# పచ్చని పంట పొలాల్లో.. ఇటుకాసురుల పొగ

**ఇటుక బట్టీ నిర్వహణ నిలిపివేయాలని గ్రామస్తుల ఆందోళన**

**అంతర్రాష్ట్ర కార్మిక చట్టానికి తూట్లు**

**బట్టీకి అక్రమంగా కలప వినియోగం**

**ఇటుకల తయారీకి చెరువు మట్టి**

**నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న గ్రామ పాలకవర్గం**

**అధికారుల కళ్లు కప్పి ఇటుకల వ్యాపారం**

మునుగోడు, ప్రభాతవార్త : చట్టాలు ఎన్ని వచ్చినా అక్రమార్కులకు చుట్టాలుగానే మారుతున్నాయి. అక్రమాలను అరికట్టాల్సిన అధికారులే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దాంతో అవినీతిపరుల ఆగడాలు మూడు ఇటుకలు... ఆరు బట్టీలుగా కొనసాగుతుంది. ఎలాంటి అనుమతులూ లేకుండానే అక్రమంగా ఇటుక బట్టీలను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు.

ఇటుక బట్టీల నిర్వహణకు గ్రామం, రెవెన్యూ, ఐబి, విద్యుత్ చౌర్యం, కార్మికుల భద్రత కోసం కార్మికశాఖ, వ్యవసాయ భూముల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేయాలంటే నాలా సుంకం చెల్లించాలి. కాలుష్య నియంత్రణ మండలి



2 లో..

## దశాబ్దం గడిచినా తీరని దామరచర్ల వ్యధ

(మొదటి పేజీ తరువాయి..)

ఆ వ్యర్థాలు కలిసిన నీరు తాగి పశుపక్ష్యాదులు, రసాయనాలు ఇంకి భూగర్భ జలాలు, విషతుల్యమైన ఆ గాలి సోకి, నీరు వాడి మనుషులు రోగాలబారిన పడుతున్నారు. వివరాలలోకి వెళితే 1998లో డక్కన్ క్రోమైట్స్ పేరిట రసాయన కర్మాగారం నిర్మించిన యాజమాన్యం ఉద్యోగాలు కల్పిస్తామంటూ మాయ మాటలు చెప్పినా సాంకేతికపరమైన విద్యలేదంటూ మొక్కుబడిగా కొందరికి ఉద్యోగాలు కల్పించి మమ అనిపించారు. ఇక్కడ తయారైన సోడియం క్రోమైట్‌కు దేశ విదేశాలలో మంచి డిమాండ్ ఉండటంతో విపరీతంగా ఉత్ప త్తి ప్రారంభించారు. రసాయన వ్యర్థాలను దుండిగల్‌లోని ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు తరలించాల్సి ఉన్నప్పటికీ అధిక వ్యయమవుతుందన్న సాకుతో ఈ వ్యర్థాలపై అవగాహన లేని ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని వేల టన్నుల విషతుల్యమైన వ్యర్థాలను కర్మాగారం సమీపంలోనే నిల్వ చేశారు. దీంతో పక్కనేఉన్న తోళ్లవాగులో విష వ్యర్థాలు చేరి ఆ నీళ్లు తాగిన పదుల సంఖ్యలో మూగజీవాలు మృత్యువాత పడటంతోపాటు భూగర్భ జలాలు కలుషితమై సమీప బోర్లలో నీరు తాగిన ప్రజలు చర్మవ్యాధులు, అనేక రోగాల బారిన పడ్డారు.

ఇక అందులో పనిచేసిన కార్మి కులు అనేక రోగాల బారిన పడటంతోపాటు అంగవైకల్యానికి గురయ్యారు. ఈ పరిస్థితులు గమనించి కొందరు వ్య ర్థాలు తొలగించాలంటూ ఉద్యమాలు చేపట్టినప్పటికీ కాలుష్య నియంత్రణ మండలి నిర్లక్ష్యంగానే వ్యవహరించింది.

ఆపైన ఉద్యమాలు తీవ్రతరం కావడంతో అప్పటికే కోట్ల రూపాయలు గడించిన యాజమాన్య ం ఫ్యాక్టరీని మూసివే సి యంత్రాలను విక్రయించి మరీ సొమ్ము చేసుకొని ఉడాయించింది. ఇప్పటికీ దశాబ్ధకాలం గడిచినా కాలుష్య నియ ంత్రణ మండలి అధికారులు గానీ, ఉన్నతాధికారులు గానీ, ఇటు యాజమాన్యంగానీ పట్టించుకోకపోవడంతో నేటికీ దాదాపు 50వేల టన్నులు వ్యర్థాలు గుట్టలుగా దర్శనమిస్తున్నాయి. వాటి వలన కలిగే అన్ని దుష్పరిణామాలు కొ నసాగుతూనే ఉనా ్నయి. కాలుష్య కోరల్లో విలవిలలాడుతున్న దామరచర్ల ప్రజలు వాటిని తొలగించే నాదుడు ఎవ రా అంటూ ఆవేదనతో ఆక్రోశిస్తూనే ఉన్నారు.

## ధనుర్మాసం పరమ పవిత్రం

(మొదటి పేజీ తరువాయి..)

దీనిని బాలభోగ అని పిలుస్తారు. ధనుర్మాసం అంటే దివ్య ప్రార్ధనకు అనువైన మాసం అని అర్ధం. ధను అనగా దేని కొరకు ప్రార్ధించడమో అనే అర్ధం. ఆండాళమ్మ పూజ, తిరుప్పావై పఠనం, గోదా కళ్యాణం ప్రసాదాలు మొదలైనవి ద్రావిడ దేశ సంప్రదాయమే అని పెద్దలు చెబుతారు. తిరుమలలో ధనుర్మాసం నెల రోజులు సుప్రభాతం బదులు తిరుప్పావై గానం చేస్తారు. సహస్రనామార్చనలో తులసీదళాలకు బదులుగా బిల్వ పత్రాలను ఉపయోగిస్తారు. శయన బేరంగా ఈ ధనుర్మాసంలో రజిత శ్రీ కృష్ణస్వామిని అర్చిస్తారు. ఇది తిరుమలలో జరిగే సం ప్రదాయం.

**బ్రహ్మ ముహూర్తంలో పారాయణం...**

ఈ ధనుర్మాసంలో ఉభయ సంధ్యలో ఇల్లు శు భ్రం చేసి దీపారాధన చేయడం వలన మహాలక్ష్మి అనుగ్రహం లభిస్తుంది. దరిద్రం దూరం అవుతుంది. ఈ మాసంలో ప్రతి రోజు బ్రహ్మ ముహూర్తంలో పారాయణం చేసిన వారు దైవానుగ్రహానికి పాత్రులగుట తథ్యమని శాస్త్ర వచనం. సాక్షాత్ భూదేవి, అవతార మూర్తి అయిన అండాల్ రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై. ద్రావిడ భాషలో తిరు అనగా పవిత్రమైన, పావై అనగా వ్రతం. త ప్రబంధం అని అర్ధం. వేదాల, ఉపనిషత్తుల సారమే తిరుప్పావై అని మన పూర్వాచార్యులు ప్రస్తుతించియున్నారు. ఉషనిషత్తులే గోదాదేవి నోట సర ్వ సులభరీతిలో వెలువడినాయని, తిరుప్పావై మహావిష్ణు పాద పద్మాలను అందుకోవడానికి మార్గదర్శకాలని చెప్పబడింది. ఈ మాసంలో విష ్ణవును మధుసూదనుడు అనేఉ పేరుతో పూజించి మొదట పదిహేను రోజులు చక్కెర పొంగలి, లేదా పులగం స్వామికి నైవేద్యంగా సమర్పించాలి. తరువాతి పదిహేను రోజులు దద్ధోజనం అర్పించాలి. పెళ్లీడు అమ్మాయిలు తమ ఇళ్ల ముందు ముగ్గులు, గొబ్బిళ్లతో పూజలు చేయడం వలన కోరిన వరుడు లభిస్తాడు. గోదాదేవి మార్గళి వ్రతం పేరుతో విష్ణువును ధనుర్మాసమంతా పూజించింది.

**శ్రీ కృష్ణుడికి తులసిమాల...**

ప్రతి రోజు ఒక పాశురంలో స్వామిని కీర్తించేది. ఈ వ్రతం వల్ల మోక్షం సిద్దిస్తుంది. శ్రీ కృష్ణుని ధనుర్మాసం నెల రోజులు తులసి మాల సమర్పించే యువతులకు నచ్చిన వరుడితో వివాహం జరుగుతుంది. ధనుర్మాస వ్రతం దీని గురించి మొదట బ్రహ్మదేవుడు నారద మహర్షికి వివరించినట్లు పురాణ కథనం. ధనుర్మాస వ్రతానికి సంబంధించిన అంశాలు బ్రహ్మాండ, ఆదిత్య పురాణాల్లో, భాగవతంలో, నారాయణ సంహితలో కనిపిస్తాయి. వ్రతం ఆచరించుకోవాలనుకునే వారు శక్తి మేరకు విష్ణు ప్రతిమను తయారు చేయించి పూజా గృహంలో ప్రతిష్టించుకోవాలి. ప్రతి రోజు సూర్యోదయానికి ముందు లేచి స్నానాధికాలు ముగించాలి. పంచామృతాలతో శ్రీ మహావిష్ణువును అభిషేకించాలి. అభిషేకానికి శంఖం ఉపయోగించడం మంచిది. తరువాత తులసీదళాలు, పూలతో అష్టోత్తర సహస్రనామాలతో స్వామిని పూజించి నైవేద్యం సమర్పించాలి. ఈ నెల రోజులూ విష్ణు కథలను చదవడం, తిరుప్పావై పఠించడం చేయాలి. నెల రోజులు చేయలేని వారు పదిహేను రోజులు, 8 రోజులు లేదా కనీసం ఒక్క రోజైనా ఆచరించవచ్చు. వ్రతాచరణ తర్వాత బ్రహ్మచారికి దానమిస్తూ ఈ శ్లోకం పఠించి ఆశీస్సులు పొందాలి.

**శ్లోకం: మధుసూదన దేవేశ ధనుర్మాస ఫలప్రదా**

తవ మూర్తి ప్రధానేన మమసంతు మనోరధా

ధనుర్మాస వ్రతం చేయడం వల్ల ఇహలోక సుఖాలు, పరలోక మోక్షం పొందుతారు. ఆత్మ, పరమాత్మను చేరడానికి ఉపకరించేదే ధనుర్మాస వ్రతం. ప్రాచీన కాలం నుండి భారతీయులందరూ ఈ వ్రతాన్ని ఆచరిస్తున్నారు. భక్తి మార్గం చేత భగవంతున్నీ సులభంగా వశపర్చుకోవచ్చని నిరూపించిన ఆరాధన తపస్విని గోదాదేవి తన పాశురాలో చివరి పాశురంలో సూచించిన విధంగా ఈ తిరుప్పావై పారాయణ చేసి వారికి తిరుప్పావై గాన శ్రవణం చేసిన వారికి ఆయురారోగ్య అష్టైశ్వర్య ముక్తి ప్రదాయం కాగలదని ఆశిద్దాం.

ఈ మాసంలో వేకువజామున చేసే పూజలో ప్రసాదంగా పులగం, పాయసం, దద్దోజనం సమర్పిస్తారు. చలికాలంలో కడుపులో జఠరాగ్ని పెరిగి తద్వారా ఆకలి పెరుగుతుంది. ఈ జఠరాగ్ని సాత్వికాహారం తీసుకోవడం వల్ల చల్లబడుతుంది. పాలు, పెరుగు, పెసరపప్పులతో చలువ చేసే గుణం ఉన్నందు వలన ప్రసాదంగా వాటిని వినియోగించడం జరుగుతుంది.

## పనులు చేసినా పైసలిస్తలేరు

(మొదటి పేజీ తరువాయి..)

వాయిదాలు,మల్టీపర్పస్ కార్మికులకు వేతనాలు, కరెంటు బిల్లులు ఇతర నిర్వహణ ఖర్చులు చెల్లించాల్సి ఉంటుందని అన్నారు. బిల్లులు సకాలం రాకపోవడంతో తప్పని పరిస్థితుల్లో అప్పులు చేసి ఖర్చు చేస్తున్నామని సర్పంచులు తమ ఆవేధన వెల్లబోసుకున్నారు. అదేవిదంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో గ్రామపంచాయితీలో సిసి రోడ్లు నిర్మించి సంవత్స రం గడుస్తున్నా ఇంతవరకు పెండింగ్ బిల్లులు చెల్లించలేదని ,తక్షణమే బిల్లులు చెల్లించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను సర్పంచులు డిమాండ్ చేశారు. ఇంతకుముందు క్రమం తప్పకుండా వచ్చే నిధులను అంచనా వేసుకునిపనులు పూర్తి చేశామని, ప్రస్తుతం నిధుల కొరత కారణంగా గ్రామ పంచాయితీల అభివృద్ధి భారంగా మారిందని, చేసిన అప్పులకు వడ్డీలు పెరుగుతున్నాయని తప్ప సర్కారు నుండి బిల్లులు రావడంలేదని సర్పంచులు వాపోయారు. ముఖ్యంగా ఆదాయ వనరులు అంతగాలేని చిన్న గ్రామ పంచాయితీలలో కార్మికులకు కనీస గౌరవవేతనాలు చెల్లించలేకపోతున్నామని మండిపడ్డారు. బిల్లులు ర్యాక తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి కొంతమంది సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రజలకు సేవచేయాలనే దృఢసంకల్పంతో సర్పంచ్‌గా పోటీచేసి గెలిస్తే , దేశంలో ఎక్కడా లేనివిదంగా తెలంగాణలో సర్పంచులు బలవన్మరణాలకు పాల్పడటం ఆంధోళన కలిగిస్తోందని వారు పేర్కొన్నారు. ఏడాదినుండి గ్రామంలో వివిద పనులు స్వంత డబ్బులతోచేయించామని, ఇవ్వాలో, రేపో బిల్లులు వస్తాయని ఎదురు చూశామని అన్నారు. చెక్కులు వచ్చిన నగదు రావడంలేదని , ట్రెజరీలో పైసలు లేవంటూ తిప్పిపంపుతున్నారని , ఒకవేళ వచ్చినా అవి మిత్తిలకే సరిపోయేలా ఉన్నాయని , రైతుల ఆత్మహత్యలు ఉన్న రాష్ట్రంలో ప్రజా ప్రతినిధుల ఆత్మహత్యలు కూడా నమోదు అవుతున్నాయని, తెలిపారు. ఇప్పటికైె కేంద్ర రాష్ట ప్రభుత్వాలు, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించడంతో పాటు గ్రామాలకు రావలసిన నిధులు సకాలంలో అందేలా చూడాలని సర్పంచులు వేడుకుంటున్నారు.

## పచ్చని పంట పొలాల్లో ఇటుకాసురుల పొగ

(మొదటి పేజీ తరువాయి..)

నుండి అనుమతులు తప్పకుండా తీసుకోవాలి. కానీ కొందరు వ్యాపారులు మాత్రం నిబంధనలు పాటించడం లేదు. అంతే కాకుండా నిబంధనలకు విరుద్దంగా పంట సాగు చేసే భూముల్లోనూ బట్టీలు నిర్వహిస్తున్నారు. రైతులకు డబ్బు ఎర చూపి నాలా సుంకం చెలి ంచకుండానే వ్యాపారం చేస్తున్నారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి చెరువులు, కుంటల నుండి మట్టిని తరలిస్తూ ఇటుకల తయారీకి వినియోగిస్తున్నారు. ఇటుకను కాల్చడానికి అడవి కలపను వాడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటున్నారు. జిల్లాలోని కొంపల్లి గ్రామ శివారులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన విజయవాడ వాసి నాగరాజు ఇటుక బట్టీలను నడిపించడం మొదలు పెట్టాడు. వీటిని ఏర్పాటు చేయాలంటే రెవిన్యూ అధికారుల అనుమతి తప్పనిసరి. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇటుక బట్టీలను కొనసాగిస్తున్నారు. బహుళ అంతస్తుల నిర్మాణాలకు ఇటుక డిమాండ్ పెరగడంతో శివారులో యధేచ్చగా నడుపుతునా ్నరు. దీంతో పాటు ఇటుకను కాల్చడానికి అక్రమంగా కలపను తీసుకువచ్చి కాల్చుతున్నారు. అటు వైపు రెవినూ ్య అధికారులు మాత్రం కన్నెత్తి చూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటుక బట్టీల వ్యాపారుల నుండి మామూళ్ల అందడంతోనే అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పచ్చిని పొలాల్లో భూ పరిరక్షణ చట్టం 129/12లో పేర్కొన్నట్లుగా వ్యవసాయానికి పనికిరాని భూముల్లో ఇటుక బట్టీలు నిర్వహించాలి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్దంగా మండలంలోని కొంపల్లి గ్రామంలో పంట భూముల్లోనే ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తున్నారు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అధికారులకు మామూళ్లు చెల్లించి అడ్డదారుల్లో బట్టీలు నిర్వహిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. మండల కేంద్రానికి 9 కిలోమీటర్ల దూరంలోనే ఈ వ్యవహారం యదేచ్ఛగా కొనసాగుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. కొంపల్లి పంచాయితీ పరిధిలోని శివారు ప్రాంతాల్లో పంట పొలాల్లో ఇటుక బట్టీలను కొనసాగిస్తుండడం గమనార్హం. పచ్చని పొలాల పక్కనే ఇటుక బట్టీలు నిర్వహిస్తుండడంతో ఆ ప్రభావం వాటిపై పడి పంటలు నష్టపోతున్నాయి.

**వ్యాపారులదే హవా....**

ఇటుక తయారీ కోసం అక్రమార్కుల కన్ను చెరువు మట్టిపై పడింది. వారు నిర్వహిస్తున్న పరిసర ప్రాంతాల్లో అడుగంటిని చెరువుల నుంవడి పూడిక మట్టిని బట్టీలకు తరలించేందుకు సంబంధిత గ్రామ సర్పంచ్‌లతో బేరసారాలు ఆడుతున్నట్లు తెలుస్తుంది. గ్రామ సర్పంచ్ గ్రామాభివృద్ధికి నిధులు సమకూర్చుకోవడం పేరిట గ్రామ సభలు నిర్వహించి తీర్మానం చేసినట్లుగా కట్టు కథలు అల్లడం కోసం అక్రమార్కులతో చేతులు కలిపినట్లు విశ్వసనీయ సమాచారం. ఎక్కడా నిబంధనలు అమలు కావడం లేదు. పట్టించుకునే వారే లేకపోవడంతో ఇటుక బట్టీల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. వీటిలో దేనికి కూడా అనుమతులు లేవు. పైగా ఇక్కడ ఇటుక బట్టీలో వాడే మట్టిని కొంపెల్లి చెరువు నుంవడి ట్రాక్టర్లతో తరలిస్తున్నారు. దీని ద్వారా వ్యాపారులు లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఇవన్నీ కళ్ల ముందు కనబడుతున్నా అధికారులకు పట్టనట్లు ఉండడం పలు అనుమానాలకు తావిస్తుంది. ఇతర జిల్లాలకు చెందిన వ్యాపారులు సైతం వచ్చి ఇక్కడ ఇటుక బటీ ్టలను నిర్వహిస్తున్నారు. కొంపల్లి చెరువు నుండి ఒ ంద్రు మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారంటే ఏ స్థాయిలో వ్యాపారం నడుస్తుందో అర్థం చేసుకోవచ్చు. ఇలా ఇటుక బట్టీలకు తరలించే మట్టికి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేదు. కొందరు నేతల అండదండలతో ఈ వ్యాపారం కొనసాగుతుందని విశ ్వసనీయ సమాచారం. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఇటుక బట్టీ వ్యాపారం ఉన్నతాధికారులు దృష్టిసారించి నిబంధనలకు విరుద్దంగా ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలను తొలగించి నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేసు ్తన్నారు.

**నా దగ్గర ఎలాంటి అనుమతులు లేవు: నాగరాజు, ఇటుక బట్టీ నిర్వాహకుడు(ఎంఎన్‌జి 03)**

ఇటుక బటీ ్ట నిర్వహణకు నేను ఎలాంటి అనుమతులు పొందలేదు. గ్రామ సర్పంచ్ అంతా చూసుకుంటానని హామీ ఇవ్వడంతో ఇక్కడ నేడు ఇటుక బట్టీని నెలకొల్పా, నా దగ్గర ఎలాంటి అనుమతులు లేవు.

**నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటాం: తహసీల్దార్ కృష్ణారెడ్డి**

మండల పరిధిలోని కొంపల్లి గ్రామ శివారులో నడుస్తున్న ఇటుక బట్టీల వివరాలను క్షేత్ర స్థాయిలో విచారించి గ్రామ అధికారుల నుండి నివేదికలు తెప్పించుకుని పరిశీలిస్తాను. నోటీసులు జారీ చేసి నాలా పర్మిన్ చేయిస్తాము. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఇటుక బటీ ్టలు ఉన్న చోట ఖచ్చితంగా వాటిపై చర్యలు తీసుకుంటాను. అనుమతి లేని ఇటుక బట్టీలను మూసి వేయిస్తాము.

**అనుమతి లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం: ఐబి ఏఈ సిద్దార్ధ**

ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా చెరువులు, కుంటల నుండి మట్టిని అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కొంపల్లి గ్రామంలోని చెరువు నుండి మట్టి తరలిస్తున్నట్లు మాకు ఎలాంటి ఫిర్యాధులు అందలేదని, ఫిర్యాధు అందిన వెంటనే విచారణ జరిపి అక్రమంగా తరలించిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తసుకుని కఠినంగా శిక్షిస్తాము.

**మేము ఎలాంటి అనుమతులు జారీ చేయలేదు: పంచాయితీ కార్యదర్శి, వడ్డేపల్లి సైదులు**

కొంపల్లి గ్రామ శివారులో వ్యవసాయ భూములు ఏర్పాటు చేసిన ఇటుకల బట్టీ నిర్వహణకు గ్రామపంచాయితీ పాలకవర్గం నుండి ఎలాంటి అనుమతులు జారీ చేయలేదు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఇటుక బట్టీని ఏర్పాటు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటాం.

# లైంగిక వేధింపులను అరికట్టాలి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



గ్రామాల్లో జరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ అన్నారు. మండలంలోని తాళ్లవెల్లంల గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం బాలల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ బాలల హక్కులను తెలియపరిచే గోడప్రతులు, నివేదికలను ఆయన ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్యతో కలిసి ప్రారంభించారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, భ్రూణ హత్యలు పెరగడంతో ఆడపిల్లల సంఖ్య తగ్గిందన్నారు. దీంతో రాబోయే సమాజానికి నష్టం జరుగుతుందని, ఇలాంటి పరీక్షలు చేసే స్కానింగ్ సెంటర్లపై నిఘా పెట్టాలని, బాల్య వివాహాలు లేని సమాజానికి కృషి చేయాలని మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు.

**నూతన కమిటీ ఎన్నిక:**

సమావేశం అనంతరం బాలల హక్కుల పరిరక్షణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్, సభ్యులుగా ఎంపిటిసి వడ్డేపల్లి లక్ష్మయ్య, కన్వీనర్‌గా జనపాల నాగమణి, కోకన్వీనర్‌గా కోగూరు ధనలక్ష్మి, సభ్యులుగా కొమ్మనపల్లి రేణుక, శైలజ, నల్లబెల్లి రజిత, నారగోని సైదులు, జోగు లావణ్య, పామనగుల్ల అంజయ్య, మాధవరెడ్డి, బత్తుల శిరీష, బత్తుల ధనలక్ష్మి, గుణగంటి కుమారస్వామి, రమేష్, నజీర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఘనంగా వైఎస్ షర్మిళ జన్మదిన వేడుకలు

**సూర్యాపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంచార్జి పిట్టా రాంరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌టిపి వ్యవస్థాపక అధ్యక్షురాలు వైస్ షర్మిళ జన్మదిన వేడుకలను శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా పిట్టా రాంరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వైఎస్ఆర్‌టిపి అధికారంలోకి వస్తుందని, షర్మిళ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. సూర్యాపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్‌టిపి జెండాను ఎగురవేస్తామన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు, గ్రామాలకు కమిటీలను వేశామని, పట్టణ కమిటీ కూడా వేసినట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ షర్మిళ ప్రశ్నించే గొంతుకగా మారారని, రాష్ట్రంలో 3500 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, దేవరం లింగారెడ్డి, గోర ఒట్ల సంజీవ, మూగ వెంకటరామిరెడ్డి, జనార్ధనచారి, ఎండి రఫీ, పిప్పాల సతీష్, సాజిద్‌బాబా, సురేష్, మల్సూరు, అంజి యాదవ్, బచ్చలకూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు ధరఖాస్తులు చేసుకోవాలి

**సూర్యాపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు అర్హులు ధరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ వెంకన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల గృహముల పథకం కింద సూర్యాపేట మండలం, మున్సిపాలిటీ పరిధిలోని మూడవ విడత ఇందిరమ్మ కాలనీలో 384 ఇళ్లు నిర్మించినట్లు తెలిపారు. నేటి నుండి 27వ తేదీ వరకు తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. మహిళల పేరున నిర్ణీత నమూనా ఫారంలో ధరఖాస్తులు చేసుకుని వాటికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, కులం, ఆదాయం, అర్జిదారులు వికలాంగులు అయితే సదరం సర్టిఫికెట్‌లను జతపరచాలన్నారు. మాజీ సైనిక ఉద్యోగులు జిల్లా సైనిక సంక్షేమ అధికారిచే జారీ చేయబడిన ధృవపత్రం జీరాక్స్ కాపీలను జయ చేయాల్సి ఉంటుందన్నారు. ఎస్సీలకు 17 శాతం, ఎస్టీ 6, మైనార్టీ 12, ఇతరులకు 65 శాతం కేటాయిస్తున్నట్లు తెలిపారు.

## ఆలయంలో కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో ఆదివరాహ లక్ష్మినరసింహ వేణు గోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా రెండవరోజు పల్లకీసేవ, పాశుర ఉచ్చరణ, తాత్పర్యం, తీర్ధప్రసాద వినియోగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి. లక్ష్మణరావు, మాజీ ధర్మకర్తలు యరగాని పూర్ణ, రాగం లింగయ్య, మాద్గుల కనకయ్య, వేముల వీరస్వామి, మాద్గుల ఎల్లయ్య, మాద్గుల లింగయ్య, అర్చకులు ముడుంబైహరీష్‌కుమారాచార్యులు, ఆలయ సిబ్బంది గుమ్మిత గోవిందరెడ్డి, యరగాని కిరణ్‌గౌడ్, యరగాని రమేష్, ఉపేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## బజార్ మృతికి మండలి చైర్మన్ గుత్తా నివాళి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కోరబోయిన బజార్ అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శనివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. అనంతరం గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజుగౌడ్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, మర్రి అబ్బయ్య, మాజీ సర్పంచ్ సుంకరి యాదగిరి, నాయకులు జనపాల శ్రీను, గోపాల్, దోటి భిక్షం, ఉయ్యాల నరేష్; జాల రమేష్, మర్రి రమేష్ పాల్గొన్నారు.

## డబల్ బెడ్‌రూం ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలి

**హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

డబల్ బెడ్‌రూం ఇళ్లకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ వజ్రాల జయశ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండు పడక గదుల గృహముల పథకం కింద మండలంలోని బూరుగడ్డ గ్రామంలో నిర్మించిన 30ఇళ్లను అర్హులకు కేటాయింపు నిమిత్తం 18.12.22నుండి 27.12.22 వరకు తహసిల్దార్ కార్యాలయంలో సంబందిత గ్రామస్థులు దరఖాస్తు చేసుకోవాలనా న్నరు. మహిళల పేరున నిర్ణీత నమూనా ఫారంలో దరఖాస్తులు చేసుకొని వాటికి ఆధార్ కార్డు, రేషన్‌కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, కులం, ఆదాయం, ఆర్జీదారుడు వికలాంగుడైతే సదరం సర్టిఫికెట్‌ను జత చేయాలన్నారు. మాజీ సైనికోద్యోగులు జిల్లా సైనిక సంక్షేమ అధికారిచే జారీ చేయబడిన ధృవపత్రం జిరాక్స్ కాపీలను జత చేయాల్సి ఉంటుందన్నారు.

## బజార్ మృతికి మాజీ జడ్పీటీసి శేపూరి నివాళి

**చిట్యాల రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కోరబోయిన వెంకటేష్ తండ్రి కోరబోయిన బజార్ అనారోగ్యంతో మృతి చెందారు. బిజెపి రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్, మాజీ జడ్పీటీసి సభ్యులు శేపూరి రవీందర్ శనివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుమారుడు వెంకటేష్‌ను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఆయన వెంట బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాస శ్రీనివాస్, కోరబోయిన లింగస్వామి, నాయకులు ఉయ్యాల లింగస్వామి, గంజి గోవర్ధన్, బూత్ అధ్యక్షుడు ఈదుల పవన్, చింతకాయల రాము, కురుపాటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య

**మునుగోడు, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



పురుగుల మందు తాగి యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని ఊకొండి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన దొడ్డి భవాని(17) శనివారం తమ వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రిలో మృతి చెందింది. భవాని తల్లి కొన్ని సంవత్సరాల క్రితమే ఆత్మహత్య చేసుకుని మరణించింది. భవానికి తండ్రి, ఒక సోదరుడు ఉన్నారు. వీరు గ్రామంలో వ్యవసాయ బావి వద్ద నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నట్లు సమాచారం. మృతురాలి మృతి చెందడానికి గత కారణాలు తెలియరావాల్సి ఉంది.

## పండ్లు పంపిణీ

**సూర్యాపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, 44వ వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ పుట్టిన రోజు సందర్భంగా హోప్, సింధు ఆర్ట్స్ అకాడమీ ఫఫౌండర్ చైర్మన్ దైద వెంకన్న ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో డయాలసిస్ సెంటర్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ మంచి మనసున్న కక్కిరేణి శ్రీనివాస్‌కు భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, భవిష్యత్‌లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డయాలసిస్ యూనిట్ ఇంచార్జి నవీన్, రేణుకుమార్, ఉపేంద్రచారి, లెనిన్, శృతి, ఎల్లయ్య, రోగుల సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ధనుర్మాస వేడుకలు

**సూర్యాపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం తెల్లవారుజామునే స్వామి వారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో పట్టు వస్త్రాలతో వివిధ పూలమాలలతో అలంకరించి శ్రీ వెంకటేశ్వరస్వామిని శ్రీ గోదాదేవి అమ్మవారిని అష్టోత్తర శతనామాలతో అర్చన చేశారు. అనంతరం తిరుప్పావై సేవా కాలం చేవారు. స్వామి వారికి వివిధ రకాల ప్రసాదాలు, నైవేద్యం సమర్పించి భక్తులకు అందజేశారు. అండాల్ గోష్టి భక్త బృందం వికాస తరంగిణి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చయకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు తిరుప్పావై వైభవాన్ని భక్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, బజ్జూరి కృష్ణయ ్య, గజ్జల రవీందర్, మాధవరావు, సుభాషిణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కొట్టెపల్లి సుధాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

### చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్

కొడిమ్యాల ప్రభాత వార్త:



సెస్ ఎన్నికల నేపథ్యంలో సాయంత్రం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కొడిమ్యాల మండలం నల్లగొండ, తిప్పాయపల్లె గ్రామాలలో పర్యటించి టిఆర్ఎస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమెల్యే పలు సూచనలు చేశారు. పార్టీ ప్రకటించిన అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.

## కెపాసిటర్ల బిగింపుతో రైతులకు విద్యుత్ ఆదా

మల్లాపూర్ - ప్రభాతవార్త :

విద్యుత్ మోటర్లకు కెపాసిటర్లు బిగింపుతో రైతులకు విద్యుత్ ఆదా ఆవుతుందని విదు య్త్ ఆధికారులు డిఇ తిరుపతి, ఎడిఇ మనోహర్, ఎఇ వినిత్‌రెడ్డి, సబ్ ఇంజనీర్ రమేష్ లు తెలిపారు. శనివారం మల్లాపూర్ సెక్షన్ పరిధిలోని మొగిలిపేట్ గ్రామంలో విద్యుత్ ఆధికారులు కెపాసిటర్‌ల బిగింపుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర భ్ంగా వారు మాట్లాడుతూ రైతులవిద్యుత్‌నూ ఆదా చేసుకోవాలని విద్యుత్ పొదుపును పాటించాలన్నారు. జిల్లాలోని 18 మండలాల్లో 235 గ్రామాల్లో ఆదర శ్ంగా నిలిచిన రెండవ గ్రామంగా మొగిలిపేట్ కావాలని కోరారు. గ్రామంలో మొత్తం 709 పంపుసెట్లకు గాను 280 కెపాసిటర్లు ఈరోజు బిగించినట్లు తెలిపారు. కాగా కెపాసిటర్ల బిగింపుపై కలిగే లాభాల గురించి అవగాహన



కల్పించిన తర్వాత ట్రాన్స్‌ఫార్మర్ల కమిటి పెద్ద మనుషులు ముందుకు వచ్చి మరో 232కెపాసిటర్లు తమ ట్రాన్స్‌ఫార్మర్లకు బిగించాలని సిబ్బందిని కోరడం గమనార్హం. తక్షణమే స్పందించిన రైతులు సర్పంచ్‌చొరవతో మొత్తం 512 కెపాసిటర్లు బిగించారు. కాగా రైతులకు అవగాహన కల్పించి స్పూర్తి నింపిన విద్యుత్ సిబ్బంది సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్ దేవేంధర్, లైన్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, లైన్‌మెన్ నరహరి, జూనియర్ లైన్‌మెన్ విష్ణులను డిఇ మెట్‌పల్లి తిరుపతి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, ఉపసర్పంచ్ సామ రవీంధర్, ఎంపిటిసి సత్తెమ్మ రాజరెడ్డి, విడిసి చైర్మెన్ లింగన్న, దూలూరి సుధాకర్‌కరెడ్డి,లు పాల్గొన్నారు.

## ఆలయాలను పరిశీలించిన టిటిడి ఆధికారులు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని గోధూర్, తిమ్మాపూర్, కొండాపూర్, యామాపూర్, వేములకుర్తి గ్రామాల్లోని దేవాలయాలను టిటిడి ఆధికారులు శనివారం పరిశీలించారు. గ్రామాల్లో టిటిడి నిధులు మంజూరు కాగా వాటిని టిటిడి ఇన్స్‌పెక్షన్ అధికారి డా.రామనాథం పరిశీలించారు. ఆయన వెంట ఎంపిపి జాజాల భీమేశ్వరి, సర్పంచ్‌లు సోమ ప్రభాకర్, సున్నం నవ్యశ్రీ, సంఘం సాగర్, ఉపసర్పంచ్ తిరుపతిరెడ్డి, నాయకులు మాజీ ఎంపిపి నేరేళ్ళ దేవేంధర్, సున్నం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో శ్రీమంతాలు

రాయికల్, ప్రభాతవార్త

పట్టణలోని 8వ అంగన్‌వాడీ కేంద్రంలోన 9నెలల గర్భిణీలకు శ్రీమంతాలు చేపట్టారు. గర్భిణీలు ప్రసవ సమయంలో తీసుకోవాల్సి న జాగ్రత్తలు, ప్రసవాలకు అందుబాటులో వాహనం, ప్రభుత్వ ఆస్పత్రులు అందుబాటులో ఉన్నాయని, ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆస ప్త్రుల్లో ప్రసవాలు పొందాలని సూచించారు. అనంతరం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గర్భినీలు మౌనిక, అంగన్‌వాడీ టీచర్లు మిట్టపెల్లి పద్మ, ఆయా సుభద్ర, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ రక్షణ, శిక్షణ తరగతులను విజయవంతం చేద్దాం

కొడిమ్యాల ప్రభాత వార్త:

కొడిమ్యాల మండల కేంద్రంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాలు అంబేడ్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రక్షణ, శిక్షణ తరగతుల కరపత్రం ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ బొంకూరి సురేందర్ సన్ని, జిల్లా అధ్యక్షులు సముద్రాల అజయ్, రాష్ట్ర కార్యదర్శి కొత్తూరి స్వామి, జిల్లా కార్యదర్శి కొలపురం రమేష్ లు పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు దేశములోని ప్రజలందరూ సమాన హక్కులు, అధికారాలతో జీవించాలనే లక్ష్యంతో మనకందించిన బారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చి దాని స్థానములో మన



స్మృతిని తీసుకొని రావాలని చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టడానికి ప్రజలందరినీ సిద్ధం చేయుటలో భాగంగానే ఈ నెల 22, 23 తేదీలలో చొప్పదండి మండలములోని గుమ్లాపూర్ గ్రామములో రెండు రొజుల భారత రాజ్యాంగ రక్షణ, శిక్షణ తరగతులను తెలంగాణ ప్రజా సంఘాల, జేఏసి రాష్ట్ర చైర్మన్ గజ్జల కాంతం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. కావున కొడిమ్యాల మండలములోని అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని రాజ్యాంగ రక్షణకు సిద్ధం కావలసిందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ళ మహేష్, పర్లపెల్లి ప్రభుదాస్, గుడిసె లక్ష్మిరాజం, చెర్ల చంద్రశేఖర్, గుండు రమేష్, సుంకె నరేష్,కోలపురం శంకర్, గుంటి తిరుపతి, చిటుపాక రాజు, లింగాల అజయ్, కొత్తూరు కిరణ్, కొత్తూరు ఆశయ్య, రామంచ శంకర్, ఎండి. రఫీక్, జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కల్వకుంట్ల

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని రాఘవపేట గ్రామానికి చెందిన అల్లె ప్రవీణ, గుండంపల్లి గ్రామానికి చెందిన జక్కుల సురేష్‌ల వివాహానికి టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, అధికార ప్రతినిధి కాటిపెల్లి ఆదిరెడ్డి, నాయకులు బైరి రవికుమార్, రైతుబంధు గ్రామాధ్యక్షుడు దెశెట్టి నాగేష్, గ్రామశాఖ నాయకుడు రాజ్‌కుమార్, మహేంధర్, రమేష్, గంగాధర్, శేఖర్, లక్ష్మిబాలు, రాజ్‌కుమార్, రాకేష్, ఎల్లయ్య, మల్లేసేలు పాల్గొన్నారు.

## ప్రమాదశాత్తు బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద శుక్రవారం రాత్రి సమయంలో బైక్ అదుపు తప్పి ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శనివారం తెలిపారు. ఆయన కథనం మేరకు బీహర్ నుంచి జీవనోపాధి నిమిత్తం మల్లాపూర్‌కు వలస వచ్చి స్థిరపడిన హమాలీ మనోహర్ సర్దార్(25) మండలంలోని రాఘవపేట్‌లో పనిముగించుకుని తన స్నేహితుడు చందన్ సర్దార్‌తో కలిసి బైక్‌పై శుక్రవారం రాత్రి సమయంలో మల్లాపూర్‌కు వస్తున్న సమయంలో మల్లాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మూల మలుపు దగ్గర ప్రమాదవశాత్తు అదుపు తప్పి పక్కనే ఉన్న చెట్ల పొదల్లో పడిపోయారు.కాగా బైక్ నడుపుతునన మనోహర్ సర్దార్ అక్కడికక్కడే మృతి చెందగా వెనుక కూర్చున్న చందన్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు. మృతుని బావ శ్రావణ్ సర్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## 18సం.లు నిండిన ప్రతి ముదిరాజ్‌కు మత్స్య కార్మిక సభ్యత్వం కల్పించాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

18సం.లు నిండిన ప్రతి ముదిరాజ్ కులాస్థుడికి మత్స్య కార్మిక సభ్యత్వం కల్పించాలని, ముదిరాజ్ కులాస్థులను బిసి-డి నుండి బిసి-ఎలోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర మత స్యకారుల సంఘం జిల్లా సోషల్ మీడియా జనరల్ సెక్రటరి ఉరుమడ్ల గంగరాజం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎందరో చదువుకున్న ముదిరాజ్ యువత ఉద్యోగాలు రాక ఏమిచేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టు ఆడుతున్నారాని, గల్ఫ్ బాట పట్టి నరకయాతన పడుతున్నారాని తెలిపారు. స్కిల్ టేస్ట్ లేకుండా మత్స్యకార్మిక సభ్యత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువత కార్యదర్శి రేగులా గంగారాజం, సోషల్ మీడియా జిల్లా యువత కార్యదర్శి విఘ్నేష్, ప్రచార కార్యదర్శి భూమేష్, కులాస్థులు పాల్గొన్నారు.

## జామ మసీద్ గేట్ నిర్మాణానికి స్థల పరిశీలన

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని ముస్లింపురలో జామ మసీద్ మెయిన్ గేట్ నిర్మాణం కొరకు మున్సిపల్ ఎఇ అరుణ్‌కుమార్ శనివారం స్థల పరిశీలన చేశారు. కాగా ఇట్టి నిర్మాణం ఎమ్మెల్యే స్వంత నిధులు రూ.2లక్షలతో నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మైనార్టీ టౌన్ అధ్యక్షుడు మహ్మద్ జావిద్, జామ మసీద్ అధ్యక్షుడు అబ్దుల్ బారి, ఎంఎంసి మాజీ డైరెక్టర్ షేక్ మహ్మద్, కమిటి సభ్యులు హైమద్, అజీజ్, నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మినృసింహ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని రేగుంట గ్రామంలో కంటే సురేష్(సుదర్శన్)-మంగ దంప తులు తమ నివాస ఆవరణలో నిర్మించిన శ్రీలక్ష్మినృసింహ స్వామి ఆల యాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం ప్రారంభించారు. అనంతరం పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## 18సం.లు నిండిన ప్రతి ముదిరాజ్‌కు మత్స్య కార్మిక సభ్యత్వం కల్పించాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :

18సం.లు నిండిన ప్రతి ముదిరాజ్ కులాస్థుడికి మత్స్య కార్మిక సభ్యత్వం కల్పించాలని, ముదిరాజ్ కులాస్థులను బిసి-డి నుండి బిసి-ఎలోకి మార్చాలని తెలంగాణ రాష్ట్ర మత స్యకారుల సంఘం జిల్లా సోషల్ మీడియా జనరల్ సెక్రటరి ఉరుమడ్ల గంగరాజం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎందరో చదువుకున్న ముదిరాజ్ యువత ఉద్యోగాలు రాక ఏమిచేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టు ఆడుతున్నారాని, గల్ఫ్ బాట పట్టి నరకయాతన పడుతున్నారాని తెలిపారు. తక్షణమే 18సం.లు నిండిన ప్రతి ముదిరాజ్ కులాస్థుడికి ఎలాంటి స్కిల్ టేస్ట్ లేకుండా మత్స్యకార్మిక సభ్యత్వం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర యువత కార్యదర్శి రేగులా గంగారాజం, సోషల్ మీడియా జిల్లా యువత కార్యదర్శి విఘ్నేష్, ప్రచార కార్యదర్శి భూమేష్, కులాస్థులు పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

ప్రభాతవార్త,గంగాధర....

నిరుపేదలకు అండగా ముఖ్యమం త్రి సహాయనిధి తోడ్పడుతుందని చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం బూర్గుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఆరు మండలాల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేశారు. ఆరు మండలాలోని 30మంది లబ్దిదారులకు 12లక్షల ఎనబై నాలువేల 4వందల రూపాయలు పంపిణి చేశారు.ఆపదలో ఆదుకునే ఆపద్బాందవుడు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అన్నారు. ఈకార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వినూత్న రీతిలో హమాలీల నిరసనలు

*చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

పెంచిన కూలీ రేట్ల ఒప్పంద జిఓను విడుదల చేస్తూ, పెంచిన రేట్లను వెంటనే అమలు చేసి విడుదల చేయాలని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పెంచిన కూలీ రేట్ల జీఓను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆద్వర్యంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో హమాలీ కార్మికులు స్థానిక ఐఎంజి పాయింట్ వద్ద చేపట్టిన నివదిక సమ్మె దీక్షలు శనివారం నాటికి నాలుగో రోజుకు చేరాయి. వినూత్న రీతిలో మోకాళ్లపై నిల్చుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేంత వరకు ప్రభుత్వంపై అంచెల వారిగా ఉద్యమాన్ని మరింత ఉదృతం



చేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హమాలీలు నాలుగు రోజులుగా చేస్తున్న ఆందోళనకు ప్రభుత్వం స్పందించకపోవడం గమనార్హమన్నారు. గత రెండేళ్ల క్రితం కుదుర్చుకున్న ఒప్పందం మేరకు పెంచిన రేట్లను అమలు చేయడం లేదన్నారు. దీంతో హమాలీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. 14 రకాల నిత్యవసర సరుకులను అందజేస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టవంతం చేయాలని, సొంత గోదాంలను నిర్మాచాలని, మంచినీటి, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు కట్టించాలని, యూనిఫాం టైలరింగ్ చార్జీలు రూ.1500లకు పెంచాలని డిమాండ్ చేశారు. పెంచిన రేట్లను వెంటనే అమలు చేస్తూ జిఓను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు టంగుటూరి రాములు, ఎస్ఎ.రహమాన్, దాసరి యాదయ్య, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు పావగళ్ల శంకరయ్య, బోదుల యాదయ్య, కాసోజు వెంకటయ్య, కొక్కు సైదులు, బోదుల లింగస్వామి, శ్రీకాంత్, శంకరయ్య, ఎండి.అబ్బాస్, మహేష్, కొరగోని ఈశ్వర్, ఇరిగి సంజీవ, పాపగల్ల లింగస్వామి, కొరగోని స్వామి, శ్రీకాంత్, ఎర్ర ధనమ్మ తదితరులున్నారు.

# 'దివీస్' ఉచిత మెగా వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

*చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

జుగ్రామీణ ప్రాంత ప్రజలకు దివీస్ యాజమాన్యం తోడ్పాటుతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచు కాయితి రమేష్‌గౌడ్ అన్నారు. శనివారం పెద్దకొండూరు గ్రామంలో దివీస్ యాజమాన్యం, తంగడపల్లి పిహెచ్‌సి సమన్వ యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. గ్రామాభివృద్ధితో పాటు



ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాడు అభినందనీయ మన్నారు. గ్రామ ప్రజల పక్షాన యాజమాన్యంకు కృతజ ్ఞతలు తెలిపారు. ఈ శిబిరంలో డా॥ సుమన్ కల్యాణ్, జయంత్ కుమార్‌ల ఆద్వర్యంలో వైద్య బృందం వైద్య పరీక్షలు చేసి ఉచితంగా సమకూర్చిన మందులను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, హెచ్‌ఇఓ సత్యనారాయణ, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి

*కోదాడ టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

ఈ నెల 29న ఖమ్మంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా అధ్యక్షురాలు వెలిదె పద్మావతి పిలుపునిచ్చారు. శనివారం తమ్మర గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ పొలం వద్ద నాట్లు వేస్తున్న కూలీల చేతుల మీదుగా వ్యకాస మహాసభల గోడపత్రికను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర ్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ ఏటేటా నిధులు తగ్గిస్తూ కఠినమైన నిబంధనలు పెట్టి ఉపాధి కూలీలకు ఉపాధి లేకుండా చేస్తుందన్నారు. ఉపాధి కూలీలందరూ కేంద్ర ప్రభుత్వం అనుసరిసు ్తన్న విధానాలకు వ్యతిరేకంగా బహిరంగ సభకు హాజరు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు. సమగ్ర వేతన చట్టాన్ని కేంద్ర ప్రభుత ్వం రూపొందించాలన్నారు. వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 29న ఖమ్మంలో భారీ బహిరంగ సభ



నిర్వహిస్తున్నామని, ఈ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా కార్యదర్శి బి. వెంకట్, ఖమ్మం మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రంలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం ఖాయం

*కోదాడ రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

ఈ నెల 21న ఖమ్మంలో నిర్వహించే టిడిపి భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని టిటిడిపి రాష్ట్ర కార్యదర్శి నంబూరి సూర్యం పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో గల ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద ఖమ్మంలో జరగబోవు బహిరంగ సభను విజయవంతం చేయుటకై ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో



జరగబోవు సభతో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు, పార్టీ సానుభూతిపరులు గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సామినేని నరేష్, చిలుకూరు వైస్ ఎంపిపి జనపనేని కృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు పిడతల శ్రీనివాసరావు, రేవంత్‌రెడ్డి, మైకు నాగులు, హబీబ్, జనార్ధన్‌రెడ్డి, రమేష్, బాబా, దుర్గారావు, కోదాటి లక్ష్మయ్య, చల్లా కొండలు, బాబు, బండారుపల్లి వెంకటేశ్వర్లు, బత్తిని రవీంద్ర, కోటి వీరయ్య, తాళ్లూరి సూరిబాబు, పెదనాటి నరసింహారావు, బండారు అశోక్, పి. నారాయణ, ఎం. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీలో చేరికలు

*కోదాడ టౌన్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

పట్టణంలోని పలు వార్డులకు చెందిన బిసి, మైనార్టీ మహిళలు శనివారం బిఎస్పీ రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర పార్టీలలో మాదిరిగా కండువా కప్పి జెండా మోసే కూలీలుగా చూడబోమని, కొంగు నడుమున చుట్టి మన బతుకులు, మన పిల్లల భవిష్యత్‌లు మార్చుకునే నాయకురాళ్ల మాదిరిగా, తమ తోబుట్టువులుగా ఆదరిస్తామన్నారు. ఎక్కడ మహిళలకు సమస్యలున్నా తక్షణమే మా మహిళా నాయకులతో వెళ్లి స్పందిస్తామన్నారు. రాబోవు



సాధారణ ఎన్నికల్లో కోదాడలో నీలి జెండా ఎగురవేసేందుకు మహిళలందరూ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రఫీ, సాలె రామారావు, రేష్మ, ఆషాబేగం, రంగమ్మ, ధనలక్ష్మి, అంతోటి జ్యోతి, ఆదిలక్ష్మి, హుస్సేన్‌బీ ఉన్నారు.

## క్షతగాత్రుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ



*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 17:*

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకుడు అంజాద్‌ఖాన్ సోదరుడు గత రెండు రోజులు క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి మిర్యాలగూడలోని ప్రైవేటు అస్పత్రిలో చిక్సిత పొందుతున్న జావేదును ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శనివారం అస్పత్రిలో పరామర్శించారు. ఈసందర్భంగా కోటిరెడ్డి వైద్యులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని తెలిపి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. అయన వెంట అనుముల మండల ఎంపీపీ సలహాదారులు పురుషోత్తం, గుంటుక మధుసూదన్‌రెడ్డి, రిక్కల గోపిరెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## హాలియా నూతన సీఐగా గాంధీనాయక్

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 17:*



హాలియా నూతన సీఐగా గాంధీనాయక్ శనివారం బాధ్యతలను స్వీకరించారు. మహబూబ్‌నగర్ జిల్లా ఎస్బీఐ స్పెషల్ బ్రాంచ్ సీఐగా పని చేసి హాలియాకు బదిలీపై వచ్చారు. ఇంతకాలం హాలియా సీఐగా విధులు నిర్వహించిన సురేష్‌కుమార్ మహబూబ్ నగర్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐగా బదిలీ అయ్యారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం



*చౌటుప్పల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీశ్రీశ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం 36వ రోజు స్థానిక 6వ వార్డు కౌన్సిలర్ ఆలె నాగరాజు-స్వాతి దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్, తోర్పునూరి నర్సింహా, చెవ్వగోని మహేష్, కళ్లెం నాగరాజు, బత్తుల మల్లేశం, మేకల అనిల్, సవ్వోజు మల్లేశంచారి, గోశిక రాజేందర్, జిల్లా చంద్రం, ఐతగోని శ్రీను, దేశగోని రాజు, జోర్కె నగేష్, అల్లి కృష్ణ, మారగోని గణేష్, పబ్బు శ్రీకాంత్, వంగూరి శ్రీను, కట్కూరి సాయి కిరణ్, సిలివేరు రాజు, చెరుకు రాకేష్, బెల్లి కృష్ణ, మార్గం శేఖర్, నాగరాజు, మీసాల శ్రీకాంత్, బొల్లు ప్రవీణ్, పాలకుర్ల వెంకటేశం తదితరులున్నారు.

## బయో డిజిల్ పరిశ్రమ కాలుష్యాన్ని అరికట్టాలని వినతి

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

బయో డిజిల్ పరిశ్రమ ద్వారా వస్తున్న కాలుష్యంను అరికట్టాలని గ్రామస్తులు శనివారం పంచాయతీ కార్యదర్శికి విన్నవించారు. గ్రామ శివారులో ఉన్నటువంటి బయో డిజిల్ పరిశ్రమ ద్వారా వాయు కాలుష్యం అవుతుందన్నారు. దీని వల్ల వాంతులు, విరోచనాలు అవుతున్నాయన్నారు. వెంటనే ప్రజా ఆరోగ్యం కోసం పరిశ్రమ నుంచి వెలువడే కాలుష్యంను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చెర్కుపల్లి భాస్కర్, నెర్లకంటి నాగరాజు, చెర్కుపల్లి శ్రీకాంత్, జనగాం సంజీవ, వడ్డెపల్లి పవన్, చెర్కుపల్లి శివ, అశోక్, కిరణ్, రామ్‌చరణ్ తదితరులున్నారు.

## 20న కిట్స్‌లో జాబ్‌మేళా

*కోదాడ రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 20వ తేదీన అన్‌స్కూల్ కంపెనీ, టాస్క్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ జాబ్ మేళాలో 2021, 2022, 2023లలో డిగ్రీ, బిటెక్, ఎంబిఎ, ఎంటెక్ పూర్తి చేసిన వారంతా అర్హులేనన్నారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ. 6.50 లక్షలు ఉంటుందన్నారు. అవకాశాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# అమరేందర్‌రెడ్డిపై భగ్గుమన్న వేములపల్లి కాంగ్రెస్ నేతలు

**వేములపల్లి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త):** మిర్యాలగూడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీగా అలుగుబెల్లి అమరేందర్‌రెడ్డి తనకు తానుగా ప్రకటించుకోవడం పట్ల వేములపల్లి కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. శనివారం మాజీ సర్పంచ్ రేగెట్టే రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్‌చార్జీగా అమరేందర్‌రెడ్డి నియమించారనడం పచ్చి అబద్దమని దీంతో పార్టీకి ఏలాంటి సంబంధం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జానారెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ ప్రమేయం లేకుండా గతంలో పీసీసీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ ఎన్నికల సమయంలో కోఆర్డినేటర్‌గా ఇచ్చినటు వంటి లెటర్‌ను చూపి ఇన్‌చార్జీ చెప్పుకోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయడమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై ఎన్నో ఉద్యమాలు, పార్టీని బలోపేతం చేస్తూ ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తూ పార్టీని పటిష్టం చేస్తుండగా ఎన్నో ఏండ్ల తదుపరి వచ్చిన అమరేందర్‌రెడ్డి ఈ విధంగా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అమరేందర్‌రెడ్డి బేషరతుగా కాంగ్రెస్ పార్టీకి, కార్యకర్తలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య, పుట్టల శ్రీనివాస్, షేక్ హాజీ, పుట్టల జానయ్య, మాతంగి చంటి, ద్రైద గిరి, సోహేల్, నవీద్, మహిముద్, హన్ను, పుట్టల సైదులు, మోరి తదితరులు పాల్గొన్నారు.



## నేడు కురుమర్తిలో ఎమ్మెల్యే చిరుమర్తి పర్యటన

**కట్టంగూర్, డిసెంబర్ 17 (ప్రభాతవార్త):** మండలంలోని కురుమర్తిలో ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పర్యటించనున్నట్లు బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఆయన వివరాలను వెల్లడిస్తూ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కురుమర్తిలో వివిధ అభివృద్ది పథకాలకు శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఏడుకొండలు విజ్ఞప్తి చేశారు.

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

**డిండి, డిసెంబర్ 17 (ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలపరిధిలోని కామేపల్లిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని కామేపల్లికి చెందిన నాయిని బక్కయ్య(57) బతుకుదెరువు కోసం కూలీపనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈనెల 7వ తేదీన పత్తి ఏరేందుకు కామేపల్లి నుంచి పడమటికి వెళ్లి తిరుగు ప్రయాణంలో సాయంత్రం కామేపల్లికి వస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో బోల్తాపడింది. దీంతో తీవ్రంగా గాయపడిన బక్కయ్యకు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందినట్లు కుటుంబికులు తెలిపారు. ఈమేరకు మృతుని భార్య కళమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్‌స్టేషన్ రైటర్ ప్రసాద్ తెలిపారు.

## తోటి మిత్రునికి ఆర్థికసహాయం

**చిట్యాల రూరల్, డిసెంబర్ 17 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఒర్సు నర్సింహ గత నెల 18న అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగా లేకపోవడంతో తనతో పాటు కలిసి చదువుకున్న 2002 పదవ తరగతి పూర్వ విద్యార్థులు కలిసి రూ. 20 వేలు సమకూర్చి శనివారం నర్సింహ కుమార్తెకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నీలకంఠం నరేష్, గుండెబోయిన నర్సింహ, తెల్లూరి మల్లేష్, పొట్లపల్లి శ్రీధర్, ఆమనగంటి సైదులు, గుండెపూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఏవో

**సుజాతనగర్, డిసెంబర్ 17 - (ప్రభాతవార్త):**



జిల్లా వ్యవసాయ అధికారి కొర్సా అభిమన్యుడు సుజాతనగర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు ధాన్యం తేమ శాతం 17 ఉండేలా కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు. తూకం విషయంలో అవకతవకలు లేకుండా చూడాలని సంబంధిత పీపీసీ ఇంచార్జికి సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి నర్మద, ఏఈవోలు శరత్, నరసింహారావు, సొసైటీ ఇంచార్జి సైదులు, శివ, రైతులు చింతాల నాగయ్య, లక్ష్మ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్ఎంఎంఎస్ రాత పరీక్ష

### - 3 కేంద్రాలు... 665 మంది విద్యార్థులు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, డిసెంబర్ 17 - (ప్రభాతవార్త):** జిల్లాలో నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) రాత పరీక్ష ఈ నెల 18వ తేదీ ఆదివారం నిర్వహించనున్నట్లు డీఈవో సోమశేఖరశర్మ తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతుంది. దీని కోసం జిల్లాలో 3 కేంద్రాలు ఏర్పాట్లు చేశారు. ఈ పరీక్షకు 665 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. బాబుక్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చుంచుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కొత్తగూడెం సింగరేణి ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు చేశారు. ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వ పరీక్షల సహాయ సంచాలకులు మాధవరావు - 9989027943 నంబర్‌కు సంప్రదించాలని, విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

## విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేత

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 17 - (ప్రభాతవార్త):** మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సింగరేణి సహకారంలో నెలకొల్పిన స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ద్వారా కోల్‌బెల్టు జిల్లాల స్థాయి ర్యాలీలో పాల్గొని ఉత్తమ క్యాంపుఫైర్ అవార్డును అందుకున్న విద్యార్థులకు హెచ్ఎం జ్యోతిరాణి చేతుల మీదుగా డిక్షనరీలను శనివారం అందించారు. ఈ సందర్భంగా జరిగిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. తొలిమెట్టు, పాఠశాల అభివృద్ధితో పాటు విద్యార్థుల ప్రగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం నాగేశ్వరరావు, ఎస్ఎంసీ చైర్మన్ చాంద్‌పాషా, దివ్యాంగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గుండపనేని సతీష్, టీచర్లు ఇన్నయ్య, సరస్వతి, కల్యాణిలు పాల్గొన్నారు.



## జాబ్‌మేళాకు విశేష స్పందన

**లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 17 - (ప్రభాతవార్త):**



మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో టాస్క్, కెరీర్ గైడెన్స్ సెల్, ఈడీ సెల్ ఆధ్వర్యంలో ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడుతూ... దేశంలో 70 శాతం మంది యువత ఉన్నారని, విద్య, వైద్యం ఉద్యోగ అవకాశాలు ఏ దేశంలో ఎక్కువగా ఉంటాయో ఆ దేశం అభివృద్ధి పరంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని, నైపుణ్యమైన శిక్షణ తరగతులకు హాజరై ఉద్యోగ అవకాశాలను ఈ తరం యువత అందిపుచ్చుకోవాలని కోరారు. 140 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రమేష్, శ్రీలత, అంజని, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన డీఏవో

**చండ్రుగొండ, డిసెంబర్ 17 - (ప్రభాతవార్త):**



జిల్లా వ్యవసాయ అధికారి కొర్సా అభిమన్యుడు తిప్పనపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు ధాన్యం తేమ శాతం 17 ఉండేలా కొనుగోలు కేంద్రానికి తీసుకొని రావాలని సూచించారు. తూకం విషయంలో అవకతవకలు లేకుండా చూడాలని సంబంధిత పీపీసీ ఇంచార్జికి సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏడీఏ లాల్‌చంద్, టెక్నికల్ ఏవో దీపక్ ఆనంద్, గానుగపాడు ఏఈవో శ్రీనివాస్, పీపీసీ ఇంచార్జి నరేష్, రైతు సోదరులు పాల్గొన్నారు.

## ఉది మెరిట్, ఎంపికైన జాబితా

**కొత్తగూడెం, డిసెంబర్ 17 - (ప్రభాతవార్త):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కోసం 48 మంది డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల కోసం ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి నేరుగా ముఖాముఖి పద్ధతిన దరఖాస్తులను ఈనెల 15వ తేదీ వరకు స్వీకరించారు. అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో నెలకు రూ.19,500 చొప్పున ఐదు నెలల పాటు ఉద్యోగం ఉంటుందని, వాక్ ఇన్ ఇంటర్వ్యూకి సంబంధించిన తుది మెరిట్ జాబితా, నిరాకరణ జాబితా, ఎంపికైన అభ్యర్థుల జాబితాను అభ్యర్థుల సందర్శన నిమిత్తం జిల్లా వెబ్‌సైట్‌లో, డీఎంహెచ్‌వో కార్యాలయం నోటీసు బోర్డులో ఉంచినట్లు తెలిపారు. ఎంపికైన వారు 19వ తేదీన ఉదయం 10.30 గంటలకు విద్యానగర్‌కాలనీలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో జరిగే కౌన్సిలింగ్‌కు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని డీఎంహెచ్‌వో జేపీఎల్ శిరీష తెలిపారు.

## తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనించి చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలి

**చండ్రుగొండ, డిసెంబర్ 17 - (ప్రభాతవార్త):** తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనను గమనించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలని చండ్రుగొండ ఎస్సై విజయలక్ష్మీ అన్నారు. మండలంలోని తిప్పనపల్లి ఎంపీయూపీఎస్ పాఠశాలలో జరిగిన పేరెంట్స్



మీటింగ్‌లో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులకు తల్లిదండ్రుల సహకారం అందించాలని, క్రమశిక్షణ ద్వారా విద్యార్థులు మంచి ప్రగతిని సాధిస్తారని అన్నారు. ఎంఈవో సత్యనారాయణ మాట్లాడుతూ... విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో నిర్వహించే సమావేశానికి తప్పని సరిగా హాజరుకావాలని, పిల్లల ప్రగతిని ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని కోరారు. పిల్లలు ప్రతీరోజు పాఠశాలలకు ఏకరూప దుస్తులు వేసుకొని హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ఆనంద్, ఎస్ఐ రసూల్, ఉప సర్పంచ్ రామారావు, ఎస్ఎంసీ చైర్మన్ దావూద్, పాఠశాల హెచ్ఎం సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం బెల్టులు, టైలు అందించారు.

## మహంకాళి అమ్మవారి గుడిలో ధ్వజస్తంభ ప్రతిష్ట

**కొత్తగూడెం, డిసెంబర్ 17 - (ప్రభాతవార్త):** అమ్మవారి దయవల్ల కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో మహంకాళి అమ్మవారి ఆలయంలో ధ్వజస్తంభం పున: ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, ఆలయ పూజారి నరేందర్, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, పరమేష్ యాదవ్, వేముల ప్రసాద్, మాదా సత్యవతి, విజయ్, సత్యనారాయణచారి, బీఆర్ఎస్ నాయకులు యూసుఫ్, మాదా శ్రీరాములు, తాండ్ర శ్రీరాములు, తాండ్ర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు పరిశీలించిన ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



*దేవరకొండ,17డిసెంబర్,ప్రభాతవార్త:*

దేవరకొండ పట్టణంలోని11వ వార్డులో రూ.50లక్షలతో చేపడుతున్న సిసి రోడ్డు పనులను శాసనసభ్యులు రవీంద్రకుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు.పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమావత్ ఉమేందర్, వేముల రాజు, ఏఈ రాజు బొడ్డుపల్లి కృష్ణ, తిరుపతయ్య, నరే ష్ ,సీతారాంలక్ష్మణ్ నాయక్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### ఫ్రెషర్స్‌డే వేడుకలలో ప్రిన్సిపల్ భగద్దీత

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశా లను రంగురంగుల పూలతో, ముగ్గులతో అలంకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ భగద్దీత మాట్లాడుతూ విద్యార్థులు కష్ట పడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యాక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి ఎఫ్ఏసి ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్, అశోక్ కుమార్, అధ్యాపకులు పవణ్ రాజ్, అనీల్, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, వెంకటేష్, శంకర్, నరేష్, భిక్షం, ఉపేందర్, శ్వేత, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




# నరకప్రయం.... ప్రయాణికుల ప్రాంగణం!!

### -లక్షలు వెచ్చించి లక్షణ్ణంగా వదిలివేసారనే ఆరోపణ

### -నిరుపయోగంగా మారిన మరుగుదోడ్లు

*తాడ్వాయి, ప్రభాతవార్త ::*

ప్రయాణికుల కోసం నిర్మించిన ఆర్జిసీ బస్‌స్టాండ్ నరక ప్రయాణంగా మారింది అంటున్నారు. మారుమూల గ్రామాల నుంచి మండల కేంద్రానికి వచ్చిన ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉండేందుకు ఉంచిన బస్‌స్టాండ్ ప్రాగణం అధ్వానంగా మారింది. మరమ్మత్తులు చేయించలేదు. ఎగువ ప్రాంతం నుంచి బొర్ల నీటిని కొందరు ఇళ్ళ నుంచి వృధ్ధగా వదిలి వేస్తున్నారు. ఆ నీరంతా బస్ స్టాండ్ ప్రాంగణంలోకి వచ్చి నిల్వ చేరుతుంది. దీంతో బురదమయంగా మారుతుందని అంటున్నారు. గుంటలు గుంటలుగా ప్రాంగణం అంతా మరీ అధ్వనంగా మారుతుంది. ప్రయాణికులు నడవలేని విధంగా నరకప్రాయంగా అయ్యింది. ఈ విషయాన్ని ఆర్జీసీ అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. కనీసం మండల కేంద్రంలోని అభివృద్ధి అధికారులైన పట్టించుకుని బస్‌స్టాండ్ ప్రాంగణంలోకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇదీ ఇలా ఉండగా ఆర్టీసీ కంట్రోలర్‌ను



నియమించకపోవడంతో హన్మకొండ నుంచి మంగపేట, ఏటూరునాగారం, భద్రాచలం, రాజమండ్రి, వెంకటాపురం వెళ్ళే బస్సులు బస్ స్టాండ్ లోపలికి రాకుండా పోతున్నాయి. బస్సుల కోసం బస్ స్టాండ్‌లో వేచి ఉన్న ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కంట్రోలర్‌ను నియమించి నట్లయితే బస్సులు లోపలికి వచ్చే విధంగా నియంత్రణ చేస్తారు. ప్రయాణి కులకు సౌకర్యంగా ఉంటుంది. లక్షలాది రూపాయలను వెచ్చించి బస్ స్టాండ్‌ను నిర్మించి పట్టించుకోక పోవడంతో ఆర్జీసీ ఉన్నత అధికారులు లక్షణ్ణంగా వదిలి వేసారనే ఆరోపణలు వస్తున్నాయి. బస్‌స్టాండ్‌లో మరుగు దొడ్లను వాడకంలోకి తేవాలని విద్యుత్ సౌకర్యన్ని ఏర్పాటు చేయాలని బస్ స్టాండ్ ప్రాంతం శుభ్రం చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సీతక్క

### ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### కొనుగోలు కేంద్రాలపై అధికారుల నిర్లక్ష్యం

### మహిళలు ఆర్ధికంగా ఎదగాలి. ఎమ్మెల్యే సీతక్క

*మంగపేట డిశంబర్17, ప్రభాతవార్త*

మంగపేట మండలంలోని కమలాపురంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క శనివారం ప్రారంభించారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాని సీతక్క డిమాండ్ చేశారు. ములుగు జిల్లాలో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుమతులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇప్పటికే గత నెలలోనే అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అనుమతులు ఇచ్చి కేవలం కమలాపురం ఐకేపీ కొనుగోలు కేంద్రానికి అనుమతులు ఇవ్వలేదని ఈవిధంగా ఇబ్బందులకు గురి చేస్తే మహిళలు ఏవిధంగా కొనుగోలు చేస్తారని సీతక్క ప్రశ్నించారు.

గత 4సంవత్సరాలుగా కమలాపురం ఐకేపీ కేంద్రానికి అధికారులు అనుమతులను ఆలస్యంగా ఎందుకు ఇస్తున్నారు. ప్రతీ సారీ నేను అధికారులకు అనేక సార్లు ఫోన్ చేసి గొడవ పెడితేనే అనుమతులు ఇస్తున్నారని ఎందుకు అధికారులకు మహిళల పట్ల ఇంత ధారుణంగా వ్యవహరిస్తున్నారని సీతక్క ప్రశ్నించారు. ఐకేపీకి అనుమతులు ఇస్తేనే మహిళలు ఆర్ధికంగా ఎదుగుతారని సీతక్క అన్నారు. గత నెల రోజులుగా ధాన్యాన్ని తరలిస్తున్నా రైతులకు అక్కౌంట్‌లలో డబ్బులు పడటం లేదని ప్రభుత్వం 48గంటలో ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో వేస్తామని చెప్పుకుంటున్న ప్రభుత్వం 48రోజులైనా రైతులకు ధాన్యం డబ్బులు అందడం లేదని సీతక్క విమర్శించారు. ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నారని అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను గాలికి వదిలేశారని, ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కరువైందని సీతక్క విమర్శించారు.

**బాదిత కుటుంబాలను పరామర్శించిన సీతక్క.**

---

మంగపేట మండలంలోని భోరునర్సాపురం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మూగల బుచ్చయ్య, కాపుల పుల్లమ్మ స్వర్గస్తులైనారు వారి కుటుంబాలను ములుగు ఎమ్మెల్యే సీతక్క పరామర్శించారు. వారి సరిస్థితి తెలుసుకుని వారి కుటుంబాలకు ఆర్ధిక సహాయాన్ని అందించారు.

**మానవత్వం చాటుకున్న సీతక్క.**

---

మంగపేట మండలంలో పలు కార్యక్రమాలకు హాజరైన సీతక్క తిరిగి వెళ్ళుతున్న క్రమంలో మల్లూరు చుంచుపల్లి గ్రామాల మధ్య ఇద్దరు ద్విచక్ర వాహనంపై వెళ్ళుతూ ప్రమాధవ శాత్తు ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడటంతో వారికి తీవ్ర గాయాలు కావడంతో వారిని గమనించిన సీతక్క వాహనాన్ని ఆపి వారిని వారికి తగిలిన గాయాలను పరిశీలించారు. గాయాలి తీవ్రంగా తగలడంతో ఆమె వాహనంలోనే మంగపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి మానవత్వం చాటుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు పూజారి సురేందర్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్‌ఖాన్, యూత్ కాంగ్రేస్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టరుశెట్టి గౌతంకుమార్, కమలాపురం గ్రామ కమిటీ అధ్ యక్షులు వేమా రవి, చింతా పున్నారావు, బండారి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు తూడి భగవాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అయ్యోరి యానయ్య, కొంకతి సాంబశివరావు, కిసాన్‌సెల్ అధ్యక్షులు చౌళం వెంకటేశ్వర్లు, ఎస్టీసెల్ మండల అధ్ యక్షులు చాద మల్లయ్య, ముత్తినేని ఆదినారాయణ, యూత్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల సోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు, సీతక్క యువసేన మండల అధ్యక్షులు సిద్దాబత్తుల జగదీష్, పీఎసిఎస్ డైరెక్టర్ బాలక్రిష్ణ, కారుబోతుల నర్సయ్య, చింతా సంపత్, తాలూకా సంపత్,





# పేదింటి ఆడపిల్లలకు చిరు కానుక ' కళ్యాణ లక్ష్మీ'



*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 16, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడ పిల్లలకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ పథకం ద్వారా వివాహానికి ఆర్ధిక సహాయం అ ందించే విధంగా ముఖ్య మంత్రి కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారన్నారుజెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముభాకర్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఏటూర్‌నాగారం మండలానికి చెందిన 17మంది లబ్దిదారులకు రూ. 17 లక్షల 272 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో ఎంతో మంది నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్ల భారంతగ్గి ందన్నారు. ఆడ పిల్లల తల్లిదండ్రులకు ఆర్ధిక చేయూతగా సీఎం కేసీఆర్ ఈ పథకాన్ని ప్రవేశ పెట్టారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్లనిదులను సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు.

## ఘనంగా వైఎస్.షర్మిల జన్మదిన వేడుకలు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 17 ప్రభాతవార్త*



పట్టణంలోని వైఎస్సార్ తెలంగాణ పార్టీ కార్యాలయంలో సూర్యాపేట జిల్లా వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షులు, హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జ్ జిల్లేపల్లి వెంకటేశ్వరరావు ఆదేశానుసారం వైఎస్.షరి ్మలమ్మ 49వ జన్మదిన వేడుకలను పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి రవికుమార్ ఆధ్వర ్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో తెలంగాణలో వైఎస్సార్‌టిపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. వైఎస్.షరి ్మలమ్మ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మఠంపల్లి మండల అధ్యక్షుడు బలుసుపాటి రవి, నియోజకవర్గ రైతుసంఘం అధ్యక్షుడు మ ్రి రవీందర్‌రెడ్డి, వేముల రాజు, టౌన్‌యూత్ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్ కలీల్, మహేష్, నాగుల్‌మీరా, యశోద తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్‌రూం ఇళ్లకు దరఖాస్తుల స్వీకరణ

*మట్టంపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త*

మండలంలోని యాతవాకిళ్లలో నిరి ్మంచిన 20 డబల్ బెడ్‌రూం ఇళ్లకు అర్హులైన వారి నుండి ఈనెల 18 నుండి 2 7 వరకు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తహసిల్దార్ సాయగౌడ్ శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాతవాకిళ్ల గ్రామానికి చెందిన నిరుపేద అర్హులైన వ్య కు ్తలు గతంలో దరఖాస్తులు ఇచ్చి ఉన్నప్పటికీ మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దర ఖాస్తులు స్వీకరించి అర్హులైన వారిని గుర్తించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మట్టంపల్లి డిసెంబర్ 17 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలోపాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్ కుమార్, మట ్టపల్లిరావు, కార్య నిర్వహణ అధి కారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీ నారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూ ర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలి



*చిట్యాల రూరల్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని సర్పంచ్ దుబ్బాక శోభ వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని నేరెడ గ్రామపంచాయితీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆమె బాలల హక్కులకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, 18 సంవత్సరాలలోపు బాలికలకు వివాహాలు చేయవద్దని, లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు తెలిస్తే వెంటనే ఫిర్యాధు చేయాలని, బాలల హక్కులను ఉల్లంఘించవద్దని, లింగ వివక్ష చూపరాదని తదితర అంశాలపై గ్రామస్తులకు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు అలివేలు మంగమ్మ, సుజాత, జ్యోతి, నాగరాణి, ఉపాధ్యాయులు, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

### నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

*కట్టంగూర్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద కుటుంబాలపాలిట వరమని నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మండలంలోని ఎరసానిగూడెం, రామచంద్రాపురంలకు చెందిన ఇరువురు ప్రాణా ప్రాయస్థితిలో ఉండి,వైద్యఖర్చులకు డబ్బులులేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి స్పందించి బాధితులకు నేనున్నాంటూ భరోసాను ఇస్తూ తక్షణమే ఇరువురికి ఎల్ఓసిని మంజూరు చేయించి శనివారం అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు విలువిచ్చి. నియోజకవర్గ ప్రజలే తన ప్రాణమనానార్నరు.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరంలా మారిందని ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి ఎల్ఓసిల ద్వారా సహాయం అందుతోందన్నారు. వైద్యం చేయించుకునే ఆర్ధిక స్తోమత లేని పేద ప్రజలందరు సీఎం రిలీఫ్ ఫండ్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈసందర్భంగా ప్రత్యేక చొరవ తీసుకొని సీఎం సహాయనిధి ద్వారా



ఎల్ ఓసిలు మంజూరు చేసినందుకు బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పిట్టంపల్లి సర్పంచి పనస సైదులుగౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పాల డుగు బాబు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాష తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

*తిరుమలగిరి డిసెంబర్ 17 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలో 5వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి పట్టణ అధ్యక్షుడు తిరుమలి యాదగిరిని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శనివారం పరామరి ్శంచారు. గత కొన్ని రోజులుగా అనా రోగ్యంతో బాధపడుతూ ఆస ్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటున్న అతనికి ధైర్యం చెప్పారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయ కులు మూల అశోక్‌రెడ్డి, సతీష్‌కుమార్, కందుకూరి లక్ష్మయ ్య తదితరులున్నారు.

## 22న రామానుజ జన్మదినం

*తిరుమలగిరి డిసెంబర్ 17 ప్రభాతవార్త*



డిసెంబర్ 22న శ్రీనివాస్ రామానుజన్ జన్మదినం సందర ్భంగా నిర్వహించబోయే గణితోత్సవం సందర్భంగా శని వారం జడ్‌పిహెచ్‌ఎస్ తిరుమలగిరిలో నిర్వహించిన మండలస్థాయి గణిత ప్రభ పరీక్షలలో తిరుమలగిరి జడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన ధరావత్ శ్రీజ ప్రధమ బహుమతి సాధించడం జరిగిందని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్‌రెడ్డి తె లిపారు. అదేవిధంగా పాఠశాలకు చెందిన కడారి రమ్య ద్వితీయ బహుమతి సాధించడం, ఇద్దరు విదా ్యర్థులను 19 న జిల్లా స్థాయిలో జరిగే గణిత ప్రభ పరీక్షకు ఎంపికయ్యారని ఆయన తెలిపారు. విద్యార్థులను గణిత ఉపాధ్యా యులు సంతోష్ వారికి అభినందనలు తెలిపారు.

## ఘనంగా కిశోర్ జన్మదిన వేడుకలు

*తిరుమలగిరి డిసెంబర్ 17 ప్రభాతవార్త*



తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిశోర్‌కుమార్ జన్మదిన వేడుకలను పండ్ల బండ్ల వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో శృతి, నాగమణి, ఉపేంద్ర, కవిత, వీరమ్మ త దితరులు పాల్గొన్నారు.

## వ్యకాస మహాసభలను విజయవంతం చేయాలి

*కట్టంగూర్, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



కట్టంగూరులో ఈనెల 19,20వతేదీల్లో జరుగనున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా 19వ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ కమిటీ సబ్యులు పెంజర్ల సైదులు పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి అధిక నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుంద న్నారు. కేంద్రం అనుసరిస్తున్న వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఉపాధి హామి పథకాన్ని 200 రోజులకు పెంచాలని,రోజు కూలి రూ.600లు ఇవ్వాలని, అందరికి పని కల్పించి పనిముట్లు,మెడికల్ కిట్లు సరఫరా చేయాలని ఆయన ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా కార్యదర్శి మురారి మోహన్, కేవీపీయస్ మండల కార్యదర్శి చిలుముల రామస్వామి, రైతు సంఘం మండలఅధ్యక్షులు,కార్యదర్శి కక్కిరేణి రామస్వామి, ఊట్కూరు యాదయ్య,కల్లు గీత కార్మిక సంఘం కార్యదర్శి దండేంపల్లి శ్రీను,వ్యకాస మండల అధ్యక్షులు ఇటుకల సురేందర్, కార్యదర్శి గుడుగుంట్ల రామకృష్ణ, శాఖకార్యదర్శులు దండేంపల్లి నర్సింహా,ముస్కు మారయ్య, గంట వెంకన్న, వంగూరి వెంకన్న పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల అందజేత

*డిండి, డిసెంబర్ 17 ప్రభాతవార్త*



డిసెంబర్ 22న భారత గణిత శాస్త్రవేత శ్రీనివాస్ రామానూజన్ జయంతి సందర్భంగా తెలంగాణ గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో మండలస్థాయిలో అన్నిఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఎంఆర్‌సి భవనం నందు గణిత పోటీ పరీక్ష నిర్వహించారు. ఈపోటీ పరీక్షలో ఎన్.ఆనంద్,చెరుకుపల్లి హై స్కూల్, కె.పావని డిండి హైస్కూల్, సిఎచ్‌రమేష్ తవాక్లపూర్ హైస్కూల్,కె.శిరీష కందుకూరు హైస్కూల్, సిఎచ్‌శ్రీజ ఆర్‌పిఆర్‌పి స్కూల్,శ్రీవాణి కెజిబివి స్కూల్, రాహుల్ రంగనాధరావు మోడల్ స్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. ఈకార్యక్రమంలో గణిత ఫోరమ్ డివిజన్ బాధ్యులు కె.శ్రీనివాసులు, కాంపల్లి జయరాజు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెంటావతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కర్ణాకర్‌రెడ్డి,రఘునందన్, శివ ప్రసాద్,ఉషారాణి, కమల, జ్యోతి పాల్గొని విజేతలకు డిండి వాస్తవ్యులు బాధమోని శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో బహుమతులు అందజేశారు.

# పెంచిన హమాలీ రేట్లను వెంటనే అమలు చేయాలి

నల్లగొండ టౌన్, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)



సివిల్ సప్లయ్ హమాలీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం పెరిగిన రేట్ల ఒప్పంద జీవోను వెంటనే విడుదల చేయాలని ఎఐటియుసి సివిల్ సప్లయ్ హమాల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక సివిల్ సప్లయ్ గోదాముల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులు చేపట్టిన రిలే నిరహార దీక్షలు శనివారం నాలుగవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 1, 2022 నుండి ప్రభుత్వం పెంచిన హామీలీ రేట్ల జీవోను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లయ్ హమాలీలు చాలీచాలని రోజు వారీ వేతనాలతో కుటుంబాలను గడుపుతున్నారన్నారు. పెంచిన వేతనాలు అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐతో పాటు జీవిత భీమా సౌకర్యం కల్పించాలని, పని ప్రదేశాలలో కార్మికుల విశ్రాంతి కొరకు చెట్లను నాటాలని, మరుగుదొడ్లను నిర్మించాలని, పరిశుభ్రమైన వాటర్‌ను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ నాయకులు సల్వాది జానయ్య, రాములు, బుచ్చయ్య, గిరి, నగేష్, సైదులు, యాదయ్య, కృష్ణ, లింగస్వామి, జానీ, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయం ఎదుట గ్రామ ప్రజల ఆందోళన

మునుగోడు, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)

గ్రామంలో పాలించే పాలకవర్గంపై తీవ్ర ఆవేదనతో గ్రామంలోని సచివాలయం ఎదుట గ్రామస్తులు ఆందోళనకు దిగి గ్రామంలో దాదాపు 70 మందితో ర్యాలీ నిర్వహించారు. వివరాల్లోకి వెళితే మండలంలోని కొంపల్లి కొంపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన ఇటుక బట్టీలకు అక్రమంగా చెరువు నుండి ఒ ఒడ్రు మట్టిని తరలించడంతో గ్రామానికి సహజ వనరు అయిన చెరువును కాపాడేందుకు గ్రామస్తులందరూ ఏకతాటిపైకి వచ్చి గ్రామ సచివాలయం వద్ద ఆందోళనకు దిగారు. గ్రామపంచాయితీలో చెరువు నుండి తరలించేందుకు ఎలాంటి తీర్మానం చేయకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని, ఇటుక బట్టీల నిర్వాహకుడు ఇటుక బట్టీని నిర్వహించేందుకు కావాల్సిన అనుమతులను పొందకుండా నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసి చెరువులోని ఒ ఒడ్రు మట్టిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నాడని, దీనిపై గ్రామ పాలకవర్గం, సర్పంచ్‌గానీ, సంబంధిత అధికారులెవరూ పట్టించుకోవడం లేదని ఆవేదనకు లోనయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామానికి ఎల్లవేళలా అండగా ఉండే చెరువును అక్రమార్కులు కొన్ని వ్యాపారాల పేరిట సొమ్ము చేసుకునేందుకు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో పెద్ద పెద్ద గోతులతో మట్టిని తోడి తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటి తాగు, సాగు నీటి వనరులకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకుని చెరువు మట్టిని తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడిమెట్ల నరసింహా, వార్డు సభ్యులు జీడిమెట్ల



సురేష్, దాం శంకరయ్య, సూర శంకరయ్య, చింతల ముత్తయ్య, సుక్క శ్రీశైలం, సూర మహేష్, మొగుదాల శేఖర్, బిజినపు కుమార్, బత్తుల శ్రీను, నెల్లికంటి చంద్రయ్య, దాము లింగస్వామి, సుక్క శంకర్, సూర రవి, దాం రాజు, భీమనపల్లి వెంకటయ్య, మొగుదాల శ్రీకాంత్, వీరమళ్ల క్రాంతి, గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బాలలను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దాలి

మునుగోడు, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)

క్రమశిక్షణ, భాధ్యత కలిగి సమాజానికి ఉపయోగపడే విధంగా బాలలను రేపటి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దాల్సిన భాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని ఎలగలగూడెం గ్రామ సర్పంచ్, బాలల పరిరక్షణ కమిటీ చైర్మన్ సురిగి చలపతి అన్నారు. శనివారం గ్రామపంచాయితీ కార్యాలయంలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 14 సంవత్సరాలలోపు పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో పనిలోకి తీసుకోవద్దని, నిబంధనలకు విరుద్ధంగా పనిలో పెట్టుకుంటే చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయన్నారు. అంగన్‌వాడీల ద్వారా పిల్లలు, బాలింతలు, గర్భిణీలకు పౌష్టికాహారం అందే విధంగా చూడాలన్నారు. బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలన, లైంగిక వేధింపులు, భ్రూణ హత్యలు తదితర అంశాల గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకన్నగౌడ్,



కార్యదర్శి స్వాతి, వార్డు సభ్యులు లింగస్వామి, ఎఎన్ఎంలు పద్మ, వసంత, అంగన్‌వాడీ టీచర్ అన్నపూర్ణ, ఆశా వర్కర్ జ్యోతి, ఉదయ్, పుష్పలత, శివాని, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకు సహకరించాలని వినతి

మునుగోడు, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)

మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామానికి 1.5 కిలోమీటర్ల దూరం బిటి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు సహకరించాలని టిఆర్ఎస్ మండల యువజన నాయకులు జంగిలి నాగరాజు శనివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి విన్నవించారు. అదే విధంగా గ్రామానికి మంజూరు అయిన నూతన రేషన్ దుకాణాన్ని ప్రారంభించి ప్రజలకు గ్రామంలోనే రేషన్ బియ్యం ఇప్పించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే రేషన్ షాపు ఏర్పాటు చేయిస్తానని, రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించే భాధ్యత తనదేనని హామీ ఇచ్చినట్లు స్పష్టం చేశారు.



## రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ

నడిగూడెం, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభలు ఈ నెల 29 నుండి 31 వరకు ఖమ్మంలో జరగనున్నందున విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని వల్లాపురం గ్రామంలో ఆ సంఘం నాయకులు శనివారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి షేక్ సైదా హుస్సేన్ మాట్లాడుతూ 29వ తేదిన భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ఉపాధి కూలీల వేతనాలు రూ. 600లకు పెంచాలన్నారు. పేదల ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. అధిక సంఖ్యలో వ్యవసాయ కార్మికులు మహాసభలకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జాన్‌బాబు, అనీఫ్, హుస్సేన్, ఖాసిం, ఖాదర్‌బాబు, మదార్‌సాహెబ్, శ్రీను, సాజిద్, సమీర్, అబ్దుల్లా, ఫజర్ తదితరులు పాల్గొన్నారు.

## గణిత శాస్త్రంలో నైపుణ్యాలు పెంచుకోవాలి

నడిగూడెం, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)



స్థానిక బాలుర ఉన్నత పాఠశాల, సిరిపురం ఉన్నత పాఠశాలలో గణితశాస్త్ర మేధావి శ్రీనివాస రామనుజన్ జయంతి సందర్భంగా శనివారం విద్యార్థులకు గణిత టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఐశ్వర్య ఫౌండేషన్ చైర్మన్ బాణాల నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, యలమర్తి శౌరి, నాయకులు వెంపటి రామారావు, పసుపులేటి జనార్ధన్, ఎస్ఎంసి చైర్మన్ మల్లేష్ టెస్టులను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. విద్యార్థులు గణితంలో నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ మాదిరిగా గణితంలో రాణించి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రకాష్‌రెడ్డి, ఉమావతి, అశోక్‌గౌడ్, శ్రీనివాసరావు, గోవర్ధన్, నర్సిరెడ్డి, ఈదయ్య, శైలజ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ చర్యలు

నడిగూడెం, డిసెంబర్ 17 (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన నడిగూడెంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం దోమల నివారణ చర్యలు చేపట్టారు. మురుగు నీరు నిల్వ ఉన్న చోట దోమల నివారణ మందు పిచికారీ చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లారు. దోమల బెడద తీవ్రమవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగు కాలువల్లో, గుంతల్లో నీరు నిల్వ ఉండడంతో దోమలు కుడుతూ బెడద తీవ్రమైంది. ఈ క్రమంలో గ్రామంలోని అన్ని వీధుల్లో నీరు నిల్వ ఉన్న చోట బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# 19 నుండి జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణ ప్రారంభం

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని జాన్‌పహాడ్ రహదారి విస్తరణ పనులను ఈనెల 19 నుండి ప్రారంభించడానికిమున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రహదారుల విస్తరణకు రూ.15 కోట్ల నిధులు మంజూరు కాగా రామాపురంరోడ్డు, పాత నేరేడుచర్ల రోడ్డు, జాన్‌పహాడ్ రోడ్డు, మిర్యాలగూడ రోడ్డునుండి రామాపురం బైపాస్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. రామాపురం, పాత నేరేడుచర్ల రహదారులను 40 అడుగుల వరకు విస్తరణ పనులుచేపట్టి మురుగు కాలువ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈనెల 19 నుండి జాన్‌పహాడ్ రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టారు. శనివారం ప్రధాన కూడలి నుండి రహదారికి ఇరువైపులా 33 అడుగుల మేరకు ఉన్న ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మైక్ ద్వారా ప్రచారం నిర్వహించారు. జాన్‌పహాడ్ రోడ్డులో ఇరువైపులా 25 అడుగుల రహదారి నిర్మాణం, 3 అడుగుల డివైడర్, ఇరువైపులా 3 అడుగుల మేర సైడ్ కాలువల నిర్మించి మిగిలిన స్థలాన్ని ఫుట్‌పాత్‌కు కేటాయించనున్నారు.గతంలో మున్సిపల్ సిబ్బంది రహదారి విస్తరణకు



మార్కింగ్ ఇవ్వగా ఇప్పటికే కొంత మంది 30 అడుగుల మేరనిర్మాణాలను తొలగించారు. ఇంకా కొంతమంది తొలగించుకోవలసి ఉన్నది. కొందరు దుకాణ యజమానులు విస్తరణపై కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నందున కోర్టును ఆశ్రయించిన వారిపై ఏ విధంగా నిర్ణయం తీసుకుంటారోనని స్థానికులు వేచి చూస్తున్నారు.

# నేరేడుచర్ల మున్సిపాల్టీలో అభివృద్ధి పనులకు రూ.10 కోట్లు మంజూరు

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలో పలు అభివృద్ధి పనులకుగాను తెలంగాణ అర్బన్, ఫైనాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ నిధుల నుండి రూ.10 కోట్లు మంజూరయ్యాయి. స్థానిక మిరా ర్యలగూడ రోడ్డు నుండి జాన్‌పహాడ్‌రోడ్డు బైపాస్ రోడ్డుకు సిసిరోడ్డు నిర్మాణానికి, విద్యుత్ దీపాలకు రూ.1 కోటి 39 లక్షలు, జాన్‌పహా డ్ రోడ్డు నుండి హుజూర్‌నగర్ రోడ్డు బైపాస్ రోడ్డుకు సిసి రోడ్డు నిర్మాణం, విదు ్యత్ దీపాలకు రూ.2 కోట్ల 79లక్ష లు, జాన్‌పహాడ్ రోడ్డు నుండి ప్రాథమిక ఆరోగ ్యకేంద్రం వరకు సిసి రోడ్డు నిర్మాణానికి రూ.52 లక్షలు, గ్రంధాల య భవన నిర్మాణానికి రూ.30 లక్షలు, సమీకృత మార్కెట్ యార్డు ప్రహారీగోడ నిర్మాణానికి రూ.33 లక్షలు, మి ర్యాలగూడ రోడ్డు నుండి ఎన్‌టిఆర్ కాలనీకి సిసి రోడ్డు నిర్మాణం, విద్యుత్ దీపాలకు రూ.38లక్షలు, ఆర్-3 కాలు వ నుండి శిశుమందిర్ స్కూల్ వరకు వాటర్ డ్రెయిన్, వంతెనల నిర్మాణానికి రూ.2 కోట్ల 84 లక్షలు, పాత నేరే డుచర్ల డంపింగ్‌యార్డు అభివృద్ధికి రూ.80 లక్షలు,



బట్టువానికుంట డంపింగ్ యార్డు అభివృద్ధికి రూ.65 లక్షలు మంజూరు కాగా టెండర్ ప్రక్రియలో ఉన్నట్లు మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు తెలిపారు.

# మండల స్థాయిలో గణిత ప్రతిభ పరీక్ష

**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 17 ప్రభాతవార్త**




నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం సూరా ్యపేట జిల్లా గణిత ఫోరం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మండలస్థాయి గణిత పరీక్షలను ప్రధానోపాధ్యాయుడు ఎల్.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ పరీక్షలలో మండలం నుండి 5 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు హాజరు కాగా ప్రధమస్థానం జ్యోతిరావుపూలే పాఠశాల విద్యార్థి బి.రామ్‌చరణ్‌తేజ, ద్వితీయ బహుమతి నేరేడుచర్ల ఉన్నతపాఠశాల విద్యార్థిని బి.విఘ్నే శ్వరిలు సాధించగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్స కుమారి, చల్లా ప్రభాకర్ రెడ్డి, అన్నపూర్ణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఈశ్వరమ్మ ఆరాధన

**మేళ్ళచెరువు డిసెంబర్ 17 ప్రభాతవార్త**

స్థానిక శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శనివారం ఈశ్వరమ్మ ఆరాధన ఉత్స వములు అత్యంత వైభవంగా జరిగాయి. అభిషేకములు, భజనలు, హారతులు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో పదిలోజు శంకరాచారి, జనిగ వెంకటేశ్వర్లు, కొర్లపాటి జానయ్య, వెంకయ్య, తిరపతమ్మ, పద్మ, చ ం ద్రమ్మతోపాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# .ఘనంగా అఖండ దీపారాధన ఉత్సవం

**మేళ్ళచెరువు డిసెంబర్ 17 ప్రభాతవార్త**



స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం 30 రోజులపాటు రాత్రింబగళ్లుగా పూజలు అందుకునేందుకు అఖండ దీపారాధన ఉత్స వ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. 30 రోజులపాటు ప్రతినిత్యం జరుగు ధనుర్మాసఉత్స వ కార ్యక్రమాలలో అఖండ దీపారాధన పూజా కార్యక్రమాలను శాస్రోక్తంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లుచేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలందరి సుఖశాంతులు, ఆరోగ ్యజీవనం కొరకు అఖండ దీపారాధన పూజా కార్యక్రమాన్ని శాస్రోక్తంగా ప్రారంభించారు. ఈ కార్య క్రమాలలో నరగిరినాధుని లక్ష్మీనర్సి ంహాచార్యులు, సిద్ధం వెంకటరత్నం లక్ష్మిదేవి, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సుప్రవేశాలకు ధరఖాస్తు చేసుకోవాలి

**నల్లగొండ కలెక్టరేట్,17డిసెంబర్,ప్రభాతవార్త:**

పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సు కొరకు అర్హతగల అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.గోపాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.అభ్యర్థులు 2సంవత్స రాల ఐటిఐ కోర్సులో 60శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి,ఎంట్రన్‌కోసం గణితం,ఫిజిక్స్,కెమిస్ట్రీ సబ్జెకులు నేర్చుకోవాలని తెలిపారు.ప్రవేశాలగడువు ఈనెల 19నుండి 2023 జనవరి 7వవరకు ఉంటుందని తెలిపారు.

# వ్యకాస బహిరంగ సభను విజయవంతం చేయాలి

**మునగాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



ఈ నెల 29న ఖమ్మంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు సోమపంగు జీనయ్య పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో మహాసభల గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల 29 నుండి 31 వరకు ఖమ్మంలో జరుగుతున్నాయన్నారు. ఈ మహాసభల సందర్భంగా 29న జరిగే భారీ బహిరంగ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్ ముఖ్య అతిధిగా హాజరవుతున్నారన్నారు. వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యకాస మండల అధ్యక్షుడు ఆరె రామకృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు కిన్నెర వెంకన్న, నాయకులు నెమ్మాది నాగయ్య, కృష్ణయ్య, మల్లయ్య, సోమయ్య, వెంకటాద్రి, గడ్డం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి బహిరంగ సభను విజయవంతం చేయాలి

**అనంతగిరి, డిసెంబర్ 17 ప్రభాతవార్త**



ఈ నెల 21న ఖమ్మంలో నిర్వహించే టిడిపి భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని టిటిడిపి మండల అధ్యక్షుడు చాపల శ్రీను పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని ఖానాపురంలో ఖమ్మంలో జరగబోవు బహిరంగ సభను విజయవంతం చేయుటకై ప్రచార రథాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరగబోవు సభతో తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్ అభిమానులు, పార్టీ సానుభూతిపరులు గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు సోమపంగు సహదేవ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వీస్ రోడ్డుకు మోక్షమెప్పుడో?

**మునగాల, డిసెంబర్ 17 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుకు మోక్షమెప్పుడోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. మండల కేంద్రంలో 65వ నెంబర్ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు లేక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు నిత్యం ప్రమాదాలకు నిలయంగా మారిన రోడ్డుపై ప్రమాదాలు సంభవించినప్పుడే తప్ప మిగిలిన సమయాల్లో దాని ఊసెత్తకపోవడంతో ప్రమాదాలు నిత్యకృత్యమవుతున్నాయి. పోలీస్ స్టేషన్‌కు ఎదురుగానే సర్వీస్ రోడ్డు నిర్మాణంలో లోపం కనిపిస్తున్నా, దీనిపై పలుమార్లు ప్రజలు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి అధికారులతో సంప్రదింపులు చేపట్టినా ఫలితం శూన్యమంటున్నారు. ఇప్పటికే వందలాది ప్రమాదాలు, పదుల సంఖ్యలో మరణాలు సంభవించినట్లు పలువురు పేర్కొంటున్నారు. సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని జిఎంఆర్ అధికారులు ముస్లింలు చేపట్టనివ్వడం లేదని అధికారులు సాకుగా చూపుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు దీనిపై సత్వరమే స్పందించి సరీ ్వస్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తీర్చాలని పలువురు కోరుతున్నారు

# వెలవెల బోతున్న పేరెంట్స్, టీచర్స్ మీటింగులు

**కూలి నాలికి వెళ్లే తల్లిదండ్రులు ప్రభుత్వం గౌరవ పారితోషికం అందించాలి**

**విద్యార్థుల విలువైన సమయం వృధా అవుతుంది**

**ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య అనుసంధానం పెంచి ప్రభుత్వ విద్యను బలోపేతం,పటిష్టం చేయుట కొరకు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ప్రతి నెల మూడవ శనివారం రోజున ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయ,తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు ప్రక్రియను కొనసాగిస్తున్నది.విధి విధానాలు సక్రమంగా కొనసాగిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చు.కానీ ప్రభుత్వ పాఠశాలల్లో చేరే పిల్లలు బడుగు బలహీన వర్గాలకు చెందిన పిల్లలే అధికంగా ఉంటారు.పిల్లల తల్లిదండ్రులు రోజు ఏదో కూలి,నాలి చేసుకుంటే తప్ప పూటగడువని స్థితిలో వున్న వాళ్ల,అటువంటి వారిని సమావేశాలకు రావాలని ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు ఎన్ని ప్రయత్నాలు చేసిన హాజరయ్యే తల్లిదండ్రుల శాతం 10 నుండి20 శాతం వరకు దాటడం లేదని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు,ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్య వాపో తున్నారు. పాఠశాల అవసరాలు, విద్యావిధానంపై సమగ్రమైన చర్చ సాగడం లేదనే అభిప్రాయం వ్యక్తమౌతున్నది.పైగా పాఠశాలలో వసతుల గురించి చర్చించిన వాటిని అమలు పరిచే నిధులకూర్పు అటు తల్లి దండ్రుల చేతిలో కానీ,ఇటు ఉపాధ్యా యుల చేతిలో కానీ లేదు.అధికారుల పర్యవేక్షణ కానీ మొదటి,రెండవ నెలలలో చర్చించిన అంశాలల్లో పురోగతి కాని కనిపించని తల్లి దండ్రులు పనులు మానుకుని సమా వేశాలకు వెళ్లడం వృధాగానే భావి స్తున్నారు. పేరెంట్స్ టీచర్స్ మీ టింగ్‌పై కొంతమంది తల్లిదండ్రులను అభిప్రాయం అడగగా వారు సంవత్సరం మొత్తం వ్యవసాయం పనులవడం వలన రెక్కాడితే కానీ డొక్కాడని బతుకులు మావి ప్రతినెల మీటింగ్ అంటే కుదరదని విద్యా సంవత్సరంలో గరిష్టంగా మూడు లేదా నాలుగు సార్లు మీటింగ్ నిర్వహిస్తే సరిపో తుందని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఇప్పటికైనా భేష జాలకు పోకుండా ఈ విషయమై పునరాలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యా య సంఘం తెలంగాణ జగిత్యాల జిల్లా శాఖ తరపున విజ్ఞప్తి చేస్తున్నారు.

## పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం

*ధర్మపురి, ప్రభాతవార్త :*



జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మపురి మున్సిపాలిటీలోని 11వ వార్డులో గల పదవీ విరమణ పొందిన ఉద్యోగులను 11వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సలహాలు, సూచనలు సమాజానికి చాలా అవసరమని, సమాజానికి వారి ప్రోత్సాహం ఉండాలని పేర్కొన్నారు. పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా వారిని సన్మానించడం కోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని సదరు వార్డు కౌన్సిలర్ పద్మను అభినందించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ పద్మ మాట్లాడుతూ పెన్షనర్లను సన్మానించే అవకాశం లభించడం సంతోషంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఎల్ఐసి ధర్మపురిశాఖ మేనేజర్ ఇందారపు రాంకిషన్, లయన్స్ క్లబ్ బాధ్యులు జక్కు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రక్షణ పక్షోత్సవాల్లో భాగంగా ఎస్సార్పీ3,3ఏ గని తనిఖీ

*నస్పూర్, ప్రభాతవార్త:*



శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ3,3ఏ గనిని శనివారం రోజున భూగర్భ గనులలో హాలేజి రోప్ ద్వారా బొగ్గు రవాణా రక్షణ పక్షోత్సవాలలో భాగంగా తనిఖీ (ఆడిట్) నిర్వహించారు. ఈ కార్యంక్రమంలో మందమర్రి ఏరియా సేఫ్టి అధికారి బి.ఓదేలు, శాంతిఖని ప్రాజెక్ట్ ఇంజనీర్ సిహెచ్.బసవరాజు పాల్గొని తనిఖీ నిర్వహించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో ఎస్సార్పీ గ్రూప్ ఏజజెంట్ గోపాల్‌సింగ్, డివై జియం ఎస్.సంతోష్ కుమార్, ఇంజనీర్ ఎస్ సాంబశివ రావు, సేఫ్టీ అధికారి ఇ.మహేందర్, పిట్ ఇంజనీర్ ప్రేమ్ కుమార్, వెంటిలేషన్ అధికారి అరుణ్ కుమార్, ఇంజనీర్ యు.సాయి శ్రావణ్, జూనియర్ సర్వే అధికారి పి.శ్రీనివాస్, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్స్, సూపర్ వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించడం దురదృష్టకరం

**-ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ్యులు బాల్క సుమన్**

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:*



జిల్లాలోని మందమర్రి మండలం వెంకటాపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరుగురు మరణించడం దురదృష్టకరమని ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజ కవర్గ శాసన సభ్యులు బాల్క సుమన్ అన్నారు. శనివారం అగ్ని ప్రమాద ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాను శివయ్య, మాను రాజ్యలక్ష్మి ఆలియాస్ పద్మ, కోటపల్లి మండలం కొండంపేట్ గ్రామానికి చెందిన మౌనిక, తన కూతుర్లు స్వీటీ, హమబిందు సింగరేణి కార్మికుడు శాంతయ్య మృతి చెందడం జరిగిందని, ఈ ఘటన చోటు చేసుకోవడం చాలా బాధాకరమని తెలిపారు. ప్రమాదం పై విచారణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటూ అన్ని విధాల ఆదుకుంటుందని తెలిపారు.

## ఘనంగా వైయస్ షర్మిల జన్మదిన వేడుకలు

*హాజీపూర్, ప్రభాతవార్త:*



వైయస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైయస్ షర్మిల జన్మదినం సందర్భంగా హాజీపూర్ మండలంలోని ముత్యంపేట్‌లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఎదుట వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా ప్రచార కార్యదర్శి పెండెం శ్రీలత మాట్లాడుతూ వైఎస్ షర్మిల తెలంగాణ ప్రజల కోసం ఎండనక వాననక ప్రజా ప్రస్థానం పాదయాత్ర చేస్తూ, ప్రజల సమస్యలను తెలుసుకుంటూ, నిరంతరం ప్రజల కోసం పాటుపడుతుందన్నారు. రాజన్న రాజ్యం రావాలంటే అది కేవలం షర్మిలతోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు నీర్ల పద్మ, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు గాదె సాయికిషోర్, ప్రచార కమిటి ఉపాధ్యక్షులు గర్రెపల్లి మనోజ్, జిల్లా ఉపాధ్యక్షులు సమీర్, తేజ, హాజీపూర్ మండల అధ్యక్షులు సాయి తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశ కార్యక్రమం

*కన్నెపల్లి, ప్రభాతవార్త:*



కన్నెపల్లి మండల కేంద్రంలో శనివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తలిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థుల ప్రగతి, మన ఊరు, మన బడి ప్రణాళిక, విద్యార్థుల సమస్యలు దాని పరిష్కార మార్గాల గురించి ప్రధానోపాధ్యాయులు శుభాష్ వారిని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. తదనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కన్నెపల్లి మండల జడ్పీటిసి కౌటారపు సత్యనారాయణ మాట్లాడుతూ నేటి బాలలే భావితరాలకు మంచి పౌరులు కావాలని, క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ముదుకు సాగాలని పేర్కొన్నారు. తదనంతరం పిల్లలకు రెండవ జత బడి బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ పులూరి రాజయ్య సురేఖ, ఉప సర్పంచ్ వెంకటేష్, ఎంపిటీసీ నెండుగురు సంతోష్ భారతి, యూత్ నాయకులు డాగయ్య, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సంపాదన సెలవులు సిసిఎల్ మంజూరుకై డిఇవోకు వినతి

*జగిత్యాల,ప్రభాతవార్త :*



2022 లో వేసవి సెలవులు పొందకుండా నిరో ధించిన ఉపాధ్యా యులకు అనగా మే-2022లో ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షల నిర్వహణ, ఇంటర్మీ డియేట్ పరీక్షలు నిర్వహణతో సంబంధ మున్న ప్రధానో పాధ్యా యులు, ఉపాధ్యా యులకు,ఇతర సిబ్బందికి అధికారులు దామాషా ప్రకారం ఆర్థిత సెలవులను కాపాడేందుకు అవసరమైన చర్యలు తీసుకొనుటకు అదేవిధంగా దసరా సెలవులలో సిడబ్ల్యూఎస్ఎన్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఉపాధ్యాయులలకు సిసిఎల్ మంజూరు కొరకు తగిన ఉత్తర్వులు ఇవ్వగలరని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ డిఆర్‌టిఎఫ్,జగిత్యాల జిల్లా శాఖ పక్షాన జిల్లా అధ్యక్షులు తుంగూరి సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్‌గౌడ్‌లు,జిల్లా విద్యాశాఖ అధికారి డా.బి.జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయుటకు,సిసిఎల్ మంజూరుకు అనుగుణమైన అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటూ జిల్లా విద్యాధికారి పేర్కొన్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి భీమా పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



టీఆర్‌నగర్‌కి చెందిన వీరభద్ర సంఘం అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ కూతురు వివాహానికి హాజరై ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం టీఆర్‌నగర్ మాజీ సర్పంచ్ కొండ శ్రీనివాస్ యొక్క కాలు ఫ్రాక్చర్ కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.వెంట కౌన్సిలర్ చాంద్‌పాషా,సుమన్,కృష్ణమూర్తి,కాసిం,సారయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన నల్లమోతు సిద్దార్థ

అడవిదేవులపల్లి 17,డిసెంబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన శీలం వరలక్ష్మి(80)శనివారం గుండెపోటుతో మృతి చెందగా, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తనయుడు,ఎన్బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్దార్థ మృతురాలి నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట టిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి ఎండిషోయబ్, గ్రామ సర్పంచ్ కొత్త మరెడ్డి,మాజి ఎంపిపి కూరాకుల మంగమ్మ చినరామయ్య, బండి వెంకటేశ్వర్లు, నల్లగంతుల నాగభూషణం ఉన్నారు.

## సీఐటీయు రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

పాలకుర్తి, డిసెంబరు17 ప్రభాతవార్త :

ఈనెల 21,22,23తేదీలలో సిద్దిపేట లో జరుగనున్న సీఐటీయు నాల్గవ రాష్ట్ర మహాసభలను సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శనివారం మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు సోమన్న హాజరై మాట్లాడుతూ కార్మిక ఉద్యమాలతో సీఐటీయును బలోపేతం చేయాలని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ బడాపెట్టుబడి దారులకు దోచిపెట్టాలని చూస్తున్నాయని తప్ప కేంద్ర ప్రభుత్వానికి కార్మికుల సంక్షేమంపై దృష్టిలేదన్నారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతన చట్టం అమలు చేయడం లేదన్నారు. కార్మికులకు సామాజిక భద్రత చట్టం అమలు చేయాలని 50సంవత్సరాలు దాటిన కారినమకులకు ఆరువేల పెన్షన్ అందించాలన్నారు. సిద్దిపేటలో జరిగే మహాసభలను కార్మికులందరు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. కార్యక్రమంలోసోమయ్య, సమ్మయ్య, ఆంజనేయులు, పరమేష్, ఎండి.అబ్బాస్, ఎండి.మైబు, యాకయ్య, గుంషా పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీలోకి తమ్మడపల్లి వాసి

జఫర్‌గడ్, డిసెంబరు17 ప్రభాతవార్త :

మండలంలోని తమ్మడపల్లి (జి)కి చెందిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్.మూర్తి ఉస్మానియా యూనివర్శిటీలో జరిగిన ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలో కేంద్ర కమిటీలోకి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



ప్రస్తుతం ఉస్మానియా యూనివర్శిటిలో సమాజశాస్త్రంలో పీహెచ్‌డి చేస్తు న్నాడు. వామపక్ష భావజాలం కలిగిన కుటుంబం నుంచి 2002లో ఎస్ఎఫ్ఐలో జాయిన్ అయి వరంగల్ ఉద్యమంలో పనిచేశారు. పై చదువులకోసం ఉస్మానియా యూనివర్శిటీలో చేరి యూనివర్శిటీ ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడిగా కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షుడిగా మూడుసార్లు ఎన్నికైనారు. ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడిగా తిరిగి రెండోసారి మూర్తి ఎన్నిక కావడంపట్ల యూనివర్శిటీ విద్యార్థులు, ప్రొఫెసర్లు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణలో బలమైన ఉద్యమాలను నిర్మించనున్నట్లు, యూనివర్శిటీలో ఎస్ఎఫ్ఐని చాంపియన్‌గా నిలబెడతానని అన్నారు.

## ఆకతాయిల వికృత చేష్టలకు ఓ నిండుప్రాణం బలి

బచ్చన్నపేట, డిసెంబరు17 ప్రభాతవార్త :

మద్యం మత్తులో ఓ యువకుడు చేసిన బైక్ రైడింగ్ వికృతచేష్టలకు నిండుప్రాణం బలైన సంఘటన బచ్చన్నపేట మండలం చిన్నరామన్‌చర్ల శివారు బచ్చన్నపేట నుంచి ఆలేరు రహదారిలో శనివారం చోటుచేసుకుంది. బచ్చన్నపేట మండలంలో కొన్నె గ్రామానికి చెందిన పాతకోటి



లక్ష్మణ్(45)మండలకేంద్రంలో డెకరేషన్ పనిచేసుకుంటు నివాసం ఉంటున్నాడు. ఆదివారం ఓ వివాహం డెకరేషన్ కుదుర్చుకున్న క్రమంలో శనివారం హైదరాబాద్‌కు వెళ్లిపూలను బచ్చన్నపేటకు తీసుకొస్తున్న క్రమంలో యాదాద్రి జిల్లా ఆలేరు మండలకేంద్రానికి చెందిన కుర్రం సాయి వివాహానికి



వచ్చి మండలకేంద్రంలో వైన్స్‌ల వద్ద మద్యం బాగాసేవించి పల్సర్ బైక్‌పై రాంగ్‌రూట్‌లో పోయి హైదరాబాద్ నుంచి వస్తున్న లక్ష్మణ్ బైక్‌ను ఢీకొనడంతో లక్ష్మణ్ కాలు పాదం ముక్కలై రోడ్డుపై పడిపోయి తలకు తీవ్రగాయాలయ్యాయి. లక్ష్మణ్‌ను జిల్లా చికిత్స నిమిత్తం తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ తరలిస్తున్న క్రమంలో మార్గమధనయంలో మృతిచెందాడు. మృతుడికి భార్య దుర్గ, కుమార్తె కిఖిత, కుమారుడు నిఖిల్ ఉన్నారు. రోజువారి కూలీపని చేసుకుని జీవనం సాగించే లక్ష్మణ్ రోడ్డుప్రమాదంలో దుర్మరణం చెందడంతో కుటుంబం రోడ్డునపడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆలేరుకు చెందిన కుర్రం సాయి మద్యం సేవించి వైన్స్ షాపువద్దనే పలువురిని ఢీకొని పోయాడని అక్కడున్న వారు తెలుపగా, మద్యం మత్తులో చేసిన వికృత చేష్టలకు ఓ నిండుకుటుంబం రోడ్డున పడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

## నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నా..

### -ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు17 ప్రభాతవార్త :

నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టితో పనిచేస్తున్నానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని నమిలిగొండ గ్రామ శివారు కడియం ఫౌండేషన్ సౌజన్యంతో కడియం యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి వరంగల్‌జిల్లా మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన సందర్శించారు. క్రీడలు మూడవరోజుకు చేరిన సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఎమ్మెల్సీగా తాను 10గిరిజన తండాల గ్రామ పంచాయతీలకు సొంత భవనాల నిర్మాణాలకు గాను రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఒక్కొక్క భవన నిర్మాణానికి రూ.25లోలు మంజూరు అవుతాయని, జనగామ, హన్మకొండ, జిల్లాల కలెక్టర్లు టెండర్ ప్రక్రియ పూర్తిచేసి జీపీ భవనాల నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని సూచించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని దత్తత తీసుకుని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు. ఈ సమావేశంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు పోగుల సారంగపాని, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, జిల్లా నాయకులు కోతిరాములు, గాదెపాక సుధాకర్‌బాబు, రాజేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద క్రైస్తవులకు బట్టలు పంపిణీ..

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు17 ప్రభాతవార్త :

స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని నిర్మలమాత క్యాథలిక్ చర్చ్ ఆవరణలో నిర్వహించిన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద క్రైస్తవులకు ఇచ్చ ప్రేమవిందు అలాగే బట్టలు పంపిణీ కార్యక్రమం శనివారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేట్ కట్‌చేసి బట్టలు పంపిణీ చేశారు. అనంతరం ఫాదర్ తాటికొండ జోసెఫ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. క్రిస్మస్ అంటే ఇవ్వడం ఒక దగ్గర కలుసుకోవడం, దేవుని జన్మదిన వేడుకలుజరుపుకోవడం అని అన్నారు. అందులో భాగంగానే సీఎం కేసీఆర్ అన్నిమతాల పండుగలను గౌరవిస్తూ దుస్తులు అందించడం జరుగుతుందన్నారు. ప్రతీ సంవత్సరం రాష్ట్రంలోని రెండున్నర లక్షల నిరుపేద క్రైస్తవులకు బట్టలు పంపిణీ కార్యక్రమం ప్రేమవిందు ఇచ్చే కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే నియోజకవర్గంలోని వేయిమంది నిరుపేద కుటుంబాలకు బట్టలు పంపిణీ చేయడం, ప్రేమవిందు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఆర్డీవో కృష్ణవేణి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీకందుల రేఖ గట్టయ్య, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, జఫర్‌గడ్‌జడ్పీటీసీ ఇల్లందుల బేబి శ్రీనివాస్, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, సీఐ అల్లె రాఘవేందర్, ఆర్ఐలు అర్జున్, రవీందర్, ఈవో సత్యనారాయణ పాల్గొన్నారు.



## ఎప్పటికీ ప్రజల గుండెలలో నరేంద్రమోడీ

### - బీజేపీ మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి

బచ్చన్నపేట, డిసెంబరు17 ప్రభాతవార్త :

గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగినటువంటి ఎన్నికలలో ప్రజలు వరుసగా ఏడవసారి కూడా నరేంద్రమోడీ అధికారాన్నే కోరుకున్నారు. ఈ విజయం గుజరాత్ ప్రజలందరికే కాదు యావత్ దేశం మొత్తం బీజేపీ వైపు అడుగులు వేస్తుంది. ప్రజలు నరేంద్రమోడీ చేస్తున్న అభివృద్ధి లక్ష్యంగా అధికారాన్ని కోరకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ చేసిన అవినీతిని ప్రజలు వరుసగా ప్రతీ ఒక్క రాష్ట్రంలో బీజేపీకి సపోర్టుగా నిలబడుతున్నారు. అలాగే తెలంగాణలో ప్రజలు కమలంవైపు అడుగులు వేస్తున్నారని వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి, వెంకటేష్, నగేష్, బీజెవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, బీజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి గద్దరాజు, శ్రీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ దళనేత విక్రంకు కన్నీటి వీడ్కోలు

## సంతాపసభలో పలువురి నివాళులు

గూడూరు, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)

పాము కాటుకు గురై మృతి చెందిన న్యూడెమోక్రసీ మాజీ అజ్ఞాత దళ కమాండర్, పార్టీ నార్త్ ఈస్ట్ తెలంగాణ రీజనల్ కమిటీ సభ్యుడు పెనక వెంకన్న అలియాస్ విక్రం అంత్యక్రియలను మండలంలోని జగన్నాయ కులగూడెంలో శనివారం నిర్వహించారు. గ్రామస్తులు, బంధువులు, పార్టీ శ్రేణుల కన్నీటి వీడ్కోలు మధ్య పార్టీ సాంప్రదాయ పద్దతిలో అంత్యక్రియల ప్రక్రియ నిర్వహించారు. అరుణోదయ కళాకారుల డప్పు నృత్యాలు, పాటల మధ్య గ్రామం నుండి స్మశానవాటిక వరకు వెంకన్న (విక్రం) మృతదేహంతో ర్యాలీ నిర్వహించారు. అక్కడ తుది జోహార్లు అర్పించి అంత్యక్రియల తంతు పూర్తి చేసారు. ఈనెల 16న ఉదయం తన పొలం వద్ద పాము కాటుకు గురై వెంకన్న మృతి చెందిన విషయం తెలిసిందే. అదే రోజు సాయంత్రం గూడూరులో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం ఆయన మృతదేహాన్ని జగన్నాయకులగూడెం తరలించి పార్టీ శ్రేణులు, బంధువుల కడసారి చూపు కోసం ఉంచారు. శనివారం ఉదయం నుండే ఎన్డీ పార్టీ దాని అనుబంధ సంస్థల నాయకులతో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు వెంకన్న మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంతాపసభ నిర్వహించగా వెంకన్న తన ప్రస్థానంలో ఎన్డీ పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఉద్యమ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఆయన ఆశయ సాధన కొరకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అంత్యక్రియల కార్యక్రమంలో న్యూడెమోక్రసీ, ప్రజాపంథా, ఎఐకెఎంఎస్ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.



# విశ్రాంత ఉద్యోగులకు అండగా ప్రభుత్వం

మహబూబాబాద్, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు కెసిఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. పెన్షనర్స్ డే సందర్భంగా పట్టణంలోని ఎస్‌ఎస్‌వి ఫంక్షన్ హాల్‌లో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయసును మూడేళ్ల పాటు పెంచిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. విశ్రాంత ఉద్యోగులు సామాజిక సేవ కార్యక్రమాల పట్ల తమ సమయాన్ని వెచ్చించాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎండి ఫరీద్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మార్నేని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**క్రిస్మస్ దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే:**

క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వం నిరుపేద క్రిస్టియన్ కుటుంబాలకు కేటాయించిన నూతన వస్త్రాలను ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఎంపి మాలోతు కవితలు శనివారం పంపిణీ చేసారు. ఈ మేరకు స్థానిక తహసీల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని మతాలను గౌరవిస్తు వారి పండుగలను ప్రభుత్వమే నిర్వహిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో కెసిఆర్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సోదరులతో కేక్ కట్ చేయించి మినీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, గోగుల రాజు, రఘు, రఫీక్, శంకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికుడి కుటుంబానికి సాయం

కేసముద్రం, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)

కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ఓ ట్రేడింగ్ కంపెనీకి చెందిన కార్మికుడు భూక్య రాజు ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను మార్కెట్ చైర్మన్ మర్రి నారాయణరావు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.5 వేల ఆర్థికసాయం అందజేసారు. మార్కెట్ పరిధిలో గుర్తింపు పొందిన కార్మికులు మృతి చెందిన సందర్భంగా మార్కెట్‌కు సెలవు ప్రకటించడం వల్ల వారి కుటుంబాలకు చేకూరే ప్రయోజనం ఏమీ ఉండని పరిస్థితి ఉందని చైర్మన్ ఆవేదన వ్యక్తం చేసారు. మార్కెట్‌కు సెలవు ప్రకటించకుండా కార్మికుడు పని చేస్తున్న సంస్థతో పాటు మార్కెట్ నుండి కొంత ఆర్థికసహాయం అందజేసే ప్రయత్నం చేయాలని, అదేవిధంగా ఆరోజు వచ్చే ఆదాయంలో 10 శాతం కార్మిక పక్షాల నుండి బాధితుని కుటుంబానికి అందజేస్తే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. దీనిని అమలు పరచేందుకు వ్యాపార వర్గాలు, కార్మిక పక్షాల ప్రతినిధులు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ భట్టు శ్రీనివాస్, డైరెక్టర్ సంకేపల్లి జనార్దన్‌రెడ్డి, కార్యదర్శులు అమరలింగేశ్వర్‌రావు, రాజు, సూపర్‌వైజర్ రాజేందర్, ఇఫ్టూ నాయకులు శివారపు శ్రీధర్, బట్టమేకల రాజు పాల్గొన్నారు.



# సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపి

మహబూబాబాద్, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)

సిఎం సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను మహబూబాబాద్ ఎంపి, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత శనివారం లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈమేరకు ఎంపి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 70 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.36.62 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను ఎంపి తన చేతుల మీదుగా లబ్దిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం కెసిఆర్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. మడప తిప్పని నాయకుడిగా కెసిఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయి ఉన్నారన్నారు. నిరుపేదల వైద్య ఖర్చుల కోసం సిఎం సహాయనిధి నుండి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి అందజేస్తున్న సిఎంకు ప్రజలు రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, కెఎస్‌ఎన్ రెడ్డి, ముత్యం వెంకన్న, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాషా, బోడ పృథ్వీరాజ్, కౌన్సిలర్లు బాణోతు హరిసింగ్, దాసరి అర్షికరవీష్, దామరకొండ ప్రవీణ్, పంజాల శ్రీనివాస్, బోడ లక్ష్మణ్, పొన్నాల యుగేంధర్ పాల్గొన్నారు.



# ఎంపీపీని పరామర్శించిన పంచాయతీ కార్యదర్శులు

పాలకుర్తి, డిసెంబరు17 (ప్రభాతవార్త) :

పాలకుర్తి ఎంపీపీ నల్లనాగిరెడ్డికి ఇటీవల గుండెకు వాల్వ్ ఆపరేషన్ చేయడంతో మండలంలోని రాఘవాపురంలో విశ్రాంతి తీసుకుంటున్న నాగిరెడ్డిని శనివారం మండలపంచాయతీ కార్యదర్శులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు ఆయన ఆరోగ్యంపట్ల జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. ఆయనను కలిసిన వారిలో పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు మక్కా లింగయ్య, యుగంధర్, వెంకటేశ్, మహేష్, రమ్య, శిరీష, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పరామర్శించారు.

# పిసిసిలో యువతకు సముచితస్థానం

గూడూరు, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)

ఇటీవల ప్రకటించిన టిపిసిసి నూతన కార్యవర్గంలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి యువతకు సముచితస్థానం కల్పించారని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి అధినేత రేవంత్‌రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపినట్లు సతీష్ తెలిపారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర కాంగ్రెస్‌లో యువతకే అధిక ప్రాధాన్యత ఉంటుందని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే గెలుపని అన్నారు. యువజన కాంగ్రెస్



నాయకత్వం పార్టీకి అండగా ఉండాలన్నారు. సతీష్‌గౌడ్‌తో పాటు రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూధన్‌రెడ్డి కూడా ఉన్నారు.

# అవార్డు రావడం హర్షణీయం

కేసముద్రం, డిసెంబర్ 17, (ప్రభాతవార్త)

మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన దళిత సామాజిక



కార్యకర్త పానుగంటి విష్ణువర్ధన్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డు అందుకోవడం హర్షణీయమని ధాత్రి రైతు సేవా సంఘం ముఖ్య సలహాదారు అంబటి మహేందర్‌రెడ్డి అన్నారు. సంఘం ఆధ్వర్యంలో కేసముద్రంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విష్ణువర్ధన్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నేషనల్ హ్యూమన్‌రైట్స్ సంస్థ ద్వారా విష్ణువర్ధన్ చేపడుతున్న సామాజిక కార్యక్రమాలు అభినందనీయమన్నారు. దీనిని గుర్తించిన భారతీయ దళిత సాహిత్య అకాడమీ వారు అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డును ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో విష్ణువర్ధన్‌కు అందజేయడం గర్వకారణమన్నారు. విష్ణువర్ధన్ భవిశ్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ఇంకెన్నో అవార్డులు సాధించాలని అభిలషించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొనకటి మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు కాసు సతీష్, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కొడారి నాగేంద్రబాబు, యారా సాగర్, పోతుల రవి, సామ సుధాకర్‌రెడ్డి, కన్నెబోయిన ఉపేందర్ పాల్గొన్నారు.

# ఎంసీహెచ్ వార్డులలో హీటర్ల ఏర్పాటు

జనగామ రూరల్, డిసెంబరు17 (ప్రభాతవార్త) :

జనగామ జిల్లా చంపక్‌హిల్స్‌లోని మాత శిశు సంరక్షణకేంద్రం ఎంసీహెచ్‌లో కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు ఆస్పత్రిలో వైద్యసేవలు పొందుతున్న గర్భిణీలు, పిల్లలకు చలికాలం దృష్ట్యా వార్డులలో హీటర్లు ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్‌రాజు తెలిపారు.



## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి కళ్యాణ్,జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి ఆరోపించారు. విద్య రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శనివారం విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని జన్కాపూర్ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయ ఏ.ఓ. రఫతుల్లాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల యొక్క ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్స్ 3500 కోట్లు పెండింగ్‌లో ఉందని ఆరోపించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రాసపుట్టు రమ్య, దుర్గం అజయ్, జిల్లా సహాయ కార్యదర్శి వైష్ణవి, జిల్లా కోశాధికారి గోలేటి ప్రదీప్, జిల్లా కమిటి సభ్యులు రమేష్, కోటేశ్వర్, జాడి విలాస్, నితిన్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :

నియోజకవర్గంలో సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు ఆ శాఖ డైరెక్టర్ బలిరాంను కోరారు. శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో డైరెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలను డైరెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాత డీఎంఎఫ్‌టి నిధులు విడుదల చేయాలని, తిర్యాణి మండలంలోని పునరావాస గ్రామాలకు చెందిన 34 జీవో ద్వారా నియామకమై మందమర్రి ఏరియాలో బదిలీ వర్కర్స్‌గా పనిచేస్తున్న వారిని దగ్గరలోని గోలేటి, అబ్బాపూర్‌లో మైన్‌లలో తీసుకోవాలని, సింగరేణి పరిధిలోని గ్రామాల నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని గ్రామాలకు సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్,కమ్యూనిటీహాల్స్, కల్వర్టుల నిర్మాణము, వివిధ అభివృద్ధి పనులకు డీఎంఎఫ్‌టి నిధులు మంజూరు చేయాలని, పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.



## ఎకరానికి 15 వేలు రైతుబంధు ఇస్తాం
### ... టిపీసీసీ సభ్యుడు గణేష్

జైనూర్,ప్రభాతవార్త :

రైతుబంధు పథకంలో సంవత్సరానికి ఒక ఎకరానికి 15 వేలు రైతుబంధు ఇస్తాం అని కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యుడు, ఆసిఫాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ రాథోడ్ గణేష్ అన్నారు. శనివారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మండలంలోని రాసిమెట్ట, భుసిమెట్ట గ్రామ పంచాయతీలో ఇంటింటికి వెళ్లి రైతులు, ప్రజలు, నిరుద్యోగులు పడుతున్న కష్టాలను తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే కాంగ్రెస్ అధికారంలో వచ్చిన వెంటనే రైతులపై ఉన్న రైతు రుణం ఏకకాలంలో రూ. రెండు లక్షలు మాఫీ చేస్తాం అని అన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డ్ కలిగిన ప్రతీ కుటుంబానికి రూ. వెయి రూపాయలు అందించే పథకం అమలు చేస్తామని అన్నారు. అనంతరం జమ్మి ఎంపిటిసి లాల్యాడె మహేదేవ్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జైనూర్ మండల అధ్యక్షుడు ముఖిద్, పార్టీ సీనియర్ నాయకుడు రాఫిక్, యువ నాయకుడు తొఫిక్ పాల్గొన్నారు.



## ఘనంగా వైఎస్సార్‌టిపి పార్టీ అధినేత్రి షర్మిలమ్మ జన్మదిన వేడుకలు

జైనూర్,ప్రభాతవార్త :

వైఎస్సా ఆర్ టిపి పార్టీ అధినేత్రి షర్మిలమ్మ జన్మదిన వేడుకలు శనివారం జైనూర్ మండల కేంద్రంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు భుక్యా గోవింద్ నాయక్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వహిద్‌ఖాన్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ త్వరలో పార్టీ అధినేత్రి కుమ్రం భీం జిల్లాలోని అన్ని మండలాల్లో బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు సమక్షంలో సుమారు వంద మంది యువకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గౌరి కొలామ్ గూడా గ్రామ పంచాయతీ చెక్ పవర్ వార్డు మెంబర్ ఖ్యామొద్దీన్, కెరమెరి మండల అధ్యక్షుడు బానోత్ తిరుపతి, జిల్లా ప్రచార అధ్యక్షుడు పవర్ హన్మంతులు ఉన్నారు.



## 4వ రోజుకు చేరిన హమాలీల నిరవధిక సమ్మె

బెజ్జూర్,ప్రభాతవార్త :

బెజ్జూర్ మండల కేంద్రంలోని ఎంఎల్‌ఎస్ పాయింట్ వద్ద ఈనెల 14వ తేదీన ప్రారంభించిన నిరవధిక సమ్మె శనివారంతో 4వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా తమకు చార్జీలు పెంచాలని, ఇప్పటి తమ చార్జీలతో కుటుంబ పోషణ భారంగా మారిందని హమాలీల సంఘం మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు తమకు చార్జీలు పెంచాలని, చార్జీల పెంపు జీవో వచ్చే వరకు నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమ్మెలో హమాలీలు గొర్లపల్లి వెంకటి,నాయిని శంకర్, నాయిని మారుతి, గణేష్, సతీష్, బాపురావు, రమేష్, గొంతయ్య, మల్లేష్ పాల్గొన్నారు.

## పాడిరైతు కుమార్తె వివాహానికి విజయడైరీ పెండ్లికానుక

లింగాలఘణపురం, డిసెంబరు17 ప్రభాతవార్త :

లింగాలఘణపురం మండలంలోని నవాబుపేట పాల ఉత్పత్తిదారుల సంఘంకు పాలుపోసే పాడి రైతు పయ్యంల ఉప్పలయ్య కుమార్తె వివాహానికి గాను శనివారం విజయడైరీ వారు పెండ్లి కానుకగా రూ.5వేల విలువైన చెక్కును డైరీ సూపర్‌వైజర్ కావటి ఉదయ్‌భాస్కర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతల సమ్మయ్య, కార్యదర్శి తాళ్లపల్లి యాదగిరి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్‌లు ఢీ,ఐదుగురికి గాయాలు
# ఇద్దరి పరిస్థితి విషమం

మిర్యాలగూడ క్రైం,17డిసెంబర్ ప్రభాతవార్త:

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సమీపంలో శనివారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొని ఐదుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. గాయాలైనవారిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా , ఇద్దరిపరిస్థితి విషమంగా ఉండటంతో హైద్రాబాద్‌కు తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ....మిర్యాలగూడ మండలం తుంగపాడ్‌కుచెందిన పత్తిమిల్లులో పనిచేసేశంకర్ తన స్నేహితుడు సతీష్‌తో కలిసి పొలంవద్దకు బైక్‌పై వెళుతుండగా ఇదేక్రమంలో అడవిదేవులపల్లి మండలం ముల్కచెర్ల గ్రామానికి చెందిన సేఫ,జగన్‌తో పాటు మరొకరు ద్విచక్రవాహనంపై మిర్యాలగూడనుండి స్వగ్రామం బయలు దేరారు. ఈ నేపద్యంలో తుంగపాడ్ సమీపంలోని సామేగాని తండా క్రాస్‌రోడ్డువద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులను ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అనంతరం వైద్యుల సూచన మేరకు హైద్రాబాద్ తరలించారు.రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు తెలిపారు.



## పేదల సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం



### -ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

బచ్చన్నపేట, డిసెంబరు17 ప్రభాతవార్త :

సంక్షేమ పథకాలను అమలు చేయడంలో సీఎం కేసీఆర్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని చిన్నరామన్ చర్ల గ్రామంలో పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను సర్పంచ్ ఖలీలా బేగం ఆజామ్ అధ్యక్షతన 31మందికి చెక్కులను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లోనూ అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, జడ్పీ వైస్‌చైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అంజయ్య, ఎంపీపీ భావండ్ల నాగజ్యోతి కృష్ణంరాజు, అధికారులు, జిల్లా మండలపరిధి నాయకులు, లబ్ధిదారులు,పాల్గొన్నారు.



# మంథని ఆర్టీసి డిపోను బలోపేతం చేసి అన్ని గ్రామాలకు బస్సులు నడిపించాలి

**- ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందించిన సిఐటియు నాయకులు**



మంథని - ప్రభాతవార్త

మంథని ఆర్టీసీ డిపోను మరింత బలోపేతం చేసి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ శనివారం మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో బస్సు డిపో బలోపేతం గురించి అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకరావాలన్నారు. మంథని ఆర్ టీసీ డిపోలో గతంలో ఉన్న బస్సులను, సిబ్బందిని యాజమాన్యం తగ్గించిందన్నారు. 2015లో డిపో పరిధిలోని 52 గ్రామాలకు బస్సులు నడిచేవని ప్రస్తుతం 32 గ్రామాలకు మాత్రమే బస్సులు నడుస్తున్నాయని ఆయన అన్నారు. గతంలో మంథని డిపోలో 41 ఆర్డీనరి బస్సులు ఉంటే ప్రస్తుతం 27బస్సులు మాత్రమే నడుస్తు న్నాయని అదేవిదంగా గతంలో డిపోలో సంవత్సరానికి దాదాపు 14వేల కిలోమీటర్లు బస్సులు తిరిగితే ప్రస్తుతం 7,738 కిలోమీటర్లు తిరిగాయన్నారు. దీనితో నియోజక వర్గం కేంద్రానికి ప్రజలు, వృద్దులు, విద్యార్థుల రావటానికి ప్రైవేట్ వాహా నాలను ఆశ్రయిచాల్సి వస్తుంద న్నారు. ఇదే పరిస్థితి కొన సాగితే మంథని డిపో మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. దీనిపైన ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు స్పందించి డిపోను బలోపేతం చేయాలని ఆయన కోరారు. ఆయన వెంట నాయకులు బాపు, రవి, అడ్డురి సంపత్ తదితరులు ఉన్నారు.

## పార్టీ క్రమశిక్షణ ఉల్లగించిన సభ్యుల సస్పెండ్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సెస్ ఎన్నికల్లో భారతీయరాష్ట్ర సమితి 15 మంది అభ్యర్థులను పోటిలో ఉన్నట్లు జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య తెలిపారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో తోట అగయ్య మాట్లాడుతూ సెస్ ఎన్నికల్లో గతంలో 12 స్థానాల నుండి పోటి చేయడం జరుగుతుందని తెలిపారు.సిరిసిల్ల బిసి అభ్యర్థులను పార్టీ స్థానం కల్పించడం జరుగుతుందన్నారు.మహిళ రిజర్వేషన్లు,ఎస్సి రిజర్వేషన్ల ప్రాధ్యానత కల్పించడం జరిగిందన్నారు.పార్టీ క్రమశిక్షణ ఉల్లగించిన వారిని పార్టీ సస్పెండ్ చేస్తునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రావు, గజబీకంర్ రాజన్న,మల్లరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదారతను చాటుకున్న ఎమ్మెల్యే సుంకె

ప్రభాతవార్త,గంగాధర...



పాఠశాలనుండి ఆటోలో వెళ్తున్న విద్యార్థులను గుర్తించి ఆటో ఆపి తన స్వంత కారులో తీసుకొని వెళ్ళి ఇంటి వద్ద దింపిన చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ ఉదారతను చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్ళితే గంగాధర మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు శుక్రవారం యధావిధిగా పాఠశాల సమయం ముంగించుకొని ఆటోలో వెళ్తుండగా ఆటోను ఆపి ఇంత మంది ఆటోలో వెళ్తె ప్రమదాలు జరుగుతాయని ఆటో డ్రైవర్‌ను మందలించి విద్యార్థులను తన కారులో తీసుకువెళ్ళి వారివారి ఇంటి వద్ద దింపడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. శాసనసభ్యుల స్థాయిలో విద్యార్థులను ఇంటివద్ద చేరవేయడంపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను కమాన్‌పూర్ పోలీసులు పట్టుకున్నారు. మండలంలోని గుండారం గ్రామంలో ప్యాసింజర్ ఆటో ఎపి 36 డబ్ల్యూ 3059 అనుమాస్పదంగా తిరుగుతుండగా వాహనాన్ని హెడ్ కానిస్టేబుల్ ఎండి.రహీం ఆపి తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం లభ్యమైనట్లు తెలిపారు. వెంటనే ఆటోలో ఉన్న సుల్తానాబాద్‌కు చెందిన పర్వతం కుమార్‌తోపాటు 6 క్వింటాళ్ల బియ్యంను పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈటెల రవీందర్ సింగ్

ఓదెల,ప్రభాతవార్త :



పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఓదెల మండలం హరిపురం గ్రామానికి చెందిన గుండేటి ఐలయ్యాయాదవ్ అన్న కూతురు వివాహం శనివారం సుల్తానాబాద్ లోని ఎస్వీఆర్ కళ్యాణ మండపంలో జరగగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్,సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణారావు,టిఆర్ఎస్ నాయకుడు నల్ల మనోహర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు,టిఎస్ టిఎస్ మాజీ చైర్మన్ రాకేష్‌లతో పాటు జెడ్పిటిసిలు,ఎంపీటీసీలు,సర్పంచులు,టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## చైతన్య యాత్రను జయప్రదం చేయండి

**- మంథని మున్నూరు కాపు సంఘం డివిజన్ అధ్యక్షుడు కిరణ్ పటేల్**

ముత్తారం, ప్రభాతవార్త.



మున్నూరు కాపులను చైతన్య పరచడానికి రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా ఈ నెల 21న మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య మంథనికి వస్తున్నారని, ఈ చైతన్య యాత్రను మంథని నియోజక వర్గంలోని మున్నూరు కాపు సంఘం నాయకులు, కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మంథని నియోజక వర్గం మున్నూ రు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల కిరణ్ పటేల్ పిలుపునిచ్చారు. శనివారం ముత్తారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, ముత్తారం మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులుచల్ల సమ్మయ్యతో కలిసి మాట్లాడారు. సూరయ్యపల్లె నుంచి మంథని పట్టణం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, మంథని పట్టణంలోని పోచమ్మ వాడలో గల మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు కందు రమేష్ పటేల్, అల్గం రవి పటేల్, జక్కుల రమేష్ పటేల్, గాదం శ్రీనివాస్ పటేల్, ఏలువాక కుమార్ పటేల్, బర్ల సంపత్ పటేల్ తదితరులున్నారు.

## ఆలయ ఫౌండేషన్ జాబ్ మేలను విజయవంతం చేయండి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించబోయే జాబ్ మేలను విజయవంతం చేయాలని ఆలయ ఫౌండేషన్ సభ్యులు రమేష్‌బాబు కోరారు. పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆలయ



ఫౌండేషన్ సభ్యులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసంత్‌నగర్‌కు చెందిన ఐఎఎస్ అధికారి ఆలయ ఫౌండేషన్ చైర్మన్ పరికిపండ్ల నరహరి ఆదేశాల మేరకు కాల్వశ్రీరాంపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో నేడు (ఆదివారం) మహిళలకు స్వయం సమృద్ధిపై అవగాహన,నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు మహిళలు యువతీ యువకులు కార్యక్రమానికి హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సభ్యులు చంద్రశేఖర్,చిలువేరు సంపత్,ఔషదపు సంపత్,ఎంపీటీసీ మొగిలి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సుందరగిరిలో అయ్యప్ప దేవాలయం వద్ద వైభవంగా అయ్యప్ప దీక్షలు

**పాదయాత్రతో కొండగట్టుకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు**

ప్రభాతవార్త,గంగాధర

గంగాధర మండలం మధురానగర్‌లోని సుందరగిరిలో ఎంతో వైభవోపేతంగా ఎంపిపి శ్రీరాం మధూకర్ దంపతులు నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప భక్తుల దీక్షలు వైభవంగా కొనసాగుతున్నాయి.



అయ్యప్ప శరణదీక్షలో నిత్యం నిమగ్నమై భజనలు చేస్తున్నారు. సిరిసిల్ల ప్రసాద్ గురుస్వామి ఆద్వర్యంలో శనివారం కొండగుట్టుకు బయలుదేరి వెళ్ళారు. ఎంపిపి శ్రీరాం మధూకర్ జండా ఊపి భక్తుల పాదయాత్రను ప్రారంభించారు.దేవాలయం విశిష్టతను నలుదిశల ప్రచారం చేయాలని సూచించారు. భక్తులు అయ్యప్పనామ స్మరణతో,నృత్యాలు చేస్తూ కొండగట్టుకు పెద్ద సంఖ్యలో పయనం అయ్యారు. ఈకార్యక్రమంలో కన్నెస్వామి సన్నిదానం అయ్యప్ప బృందం పాల్గొన్నారు.

## సజీవ దహన సంఘటనపై దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలి

**- క్యాతం వెంకట రమణ**

గోదావరిఖని, ప్రభాతవార్త.

మంచిర్యాల జిల్లా మందమర్రి మండల వెంకటాపూర్ గ్రామంలో జరిగిన సజీవ దహన దుర్ఘటనపై తీవ్ర దిగ్రాబ్రాంతి వ్యక్తం చేస్తూ ఘటనకు సంబంధించిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సీ మోర్చ రాష్ట్ర నాయకులు క్యాతం వెంకట రమణ డిమాండ్ చేశారు. శనివారం సంఘటన స్థలాన్ని క్యాతం వెంకట రమణ బృందం సందర్శించారు. ఆరుగురు సజీవ దహనంతో మృతి చెందిన సంఘటనపై అక్కడి పోలీసులచే ఆరా తీశారు. సంఘటన స్థలాన్ని సందర్శించిన వారిలో దబ్బెట కమలాకర్, గోషిక రమేష్, మేకల నారాయణ తదితరులున్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి

దామరచర్ల డిసెంబర్ 17 ప్రభాతవార్త

విద్యార్థి సమస్యలపై తెలుసుకునేందుకు వెళ్లిన విద్యార్థి సంఘం నాయకులపై అనుచితంగా ప్రవరి ్తంచిన దామరచర్ల ఆదర ్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలంటూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కొర్ర సైదానాయ క్ డిమాండ్ చేశారు. మోడల్‌స్కూల్‌లో అనేక సమస్యలున్నాయంటూ విద్యార్థులు తెలిపిన సమాచారంపైవెళ్లిన మ ండల కార్యదర్శి ధీరావత్ వీరన్ననాయక్, మరి కొందరు నాయకులపై ప్రిన్సిపాల్ దురుసుగా వ్యవహరించి మద్యం తాగి వచా ్చరంటూ బయటకు గెంటివేసే ప్రయత్నం చేశారని, తమకు తాగే అలవాటు లేదన్నా వినకుండా పోలీసులను పిలిపించగా కానిస్టేబుల్ సైదులు వచ్చి విద్యార్థి సంఘం నాయకులను పరీక్షించగా ఎలాంటి మద్యం తాగిన ఆనవాళ్లు లేవని, తప్పుడు సమాచారం ఇవ్వడం పద్ధతి కాదంటూ ప్రిన్సిపాల్‌కు తెలిపినట్లు పేర్కొనా ్నరు. తన అక్ర మాలు ఎక్కడ బయటపడతాయోనని విద్యార్థి సంఘం నాయకులను అడ్డుకున్న ప్రిన్సిపాల్ గతంలో కూడా విద్యా ర్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించాడని ఆరోపించారు. వీటన్నింటిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి ప్రిన్సిపాల్‌ను తక్షణమే ససె ్పండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పలు విద్యార్థి సంఘాల నాయకులున్నారు.

# డబల్‌బెడ్ రూం ఇళ్ల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

చింతలపాలెం డిసెంబర్ 17 ప్రభాతవార్త

డబల్ బెడ్‌రూం ఇళ్ల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు శనివారం తహసిల్దార్ సచిన్ చందర్‌తివారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో రెండు పడక గదుల పథకం కింద మంజూరై నిర్మించబడిన ఇళ్ల కొరకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 18వ తేది నుండి 27వ తేది వరకు ఉదయం 10.30 నుండి సాయంత్రం 5 గంటలకు తహసిల్దార్ కారా ్యలయం నందు సంబంధిత గ్రామస్థులనుండి దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. ఈ దరఖాస్తు



మహిళల పేరున నిర్ణీత నమూనాయందు పూర్తి వివరాలుపొందుపరిచి దరఖాస్తు వెంట ఆధార్‌కార్డ్ జిరాక్ ్స, రేషన్‌కార్డు జిరాక్స్, ఓటర్ గుర్తింపుకార్డు జిరాక్ ్స, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, వికలాంగులైనచో సదరం సర్టిఫికెట్, మాజీ సైనికోద్యోగులు అయితే జిల్లా సైనిక సంక్షేమ అధికారిచే జారీ చేయబడిన ధృవపత్రాలు జతపరచవలెనన్నారు. ఇట్టి అవకాశాన్ని గ్రామస్థులు నిర్ణీత గడువులోపు తహసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలన్నారు.

# ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు సిఎం కేసీఆర్

## ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

అనునిత్యం ప్రజాసేవలో తరించే నిస్వార్ధ సేవకుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. శనివారం నార్కట్‌పల్లి మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన రాంరెడ్డి తండ్రి భగవత్ రెడ్డి కి అనారోగ్యం కారణంగా చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని రూ.10 లక్షల ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు విలువిచ్చి నియోజకవర్గ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు అహర్నిషలు కృషి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలా మారిందని ఎంతో మంది నిరుపేద ప్రజలకు వైద్య ఖుర్చుల నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసిల ద్వారా సహాయం అందుతోందని అన్నారు. వైద్యం



చేయించుకునే ఆర్థిక స్థోమత లేని పేద ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేక చొరవ తీసుకుని ఎల్ఓసి మంజూరు చేయించినందుకు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళతా

నార్కట్‌పల్లి, డిసెంబర్ 17 ప్రభాతవార్త

శబరిమలలో తెలుగు రాష్ట్రాల ప్రజలు ఎదురొ ్కంటున్న పలు సమస్యలను కేరళ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమితులైన పెందోట సోము అన్నారు. శనివారం ఆయనను ప్రచార కార్యదర్శిగా నియమిస్తూ అభినందనలు అందజేసిన కేంద్ర కమిటి అధ్యక్షుడు రాజీవ్ దేశ్పాండేకు కృతజ ్ఞతలు తెలిపి మాట్లాడారు. తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార కమిటి రాష్ట్ర మరియు కేంద్ర కమిటీలకు



ఆలయన కృతజ్ఞతలు తెలిపారు. సమితి కార్యక్రమాలను ప్రచారం చేయడంలో తన వంతు కృషి చేస్తానని, అయ్యప్ప భక్తులు శబరిమలలో ఎదుర్కొంటున్న పలు సమస్యలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రాష్ట్ర కమిటీ మరియు కేంద్ర కమిటీల ద్వారా అందించేందుకు తన వంతు ప్రచారం, ప్రయత్నం చేస్తానని తెలిపారు.

# గణితప్రతిభా పరీక్షల్లో జిల్లా స్థాయికి ఎంపిక

చిట్యాల,17,డిసెంబర్, ప్రభాతవార్త:



తెలంగాణ మాథ్స్ ఫోరం నల్లగొండ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్‌ను చిట్యాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. మండలస్థాయి గణిత ప్రతిభ పరీక్షలో వి ద్యా ర్థులుఇంగ్లీష్‌మీడియం నుండి వెల్మినేడుకు చెందిన సాయిమోహ ంత్, నేరేడకు చెందిన ఇరగదిండ్ల మాన్యత, మిర్యాల శ్రీనిధి, తెలుగు మీడియం నుండి పనిపాకలకు చెందిన ఎం.దివ్య, చిట్యాలకు చెందిన డి. శ్రావణి, ఎస్‌కె.ఫాతిమాలు ఉత్తమ ప్రతిభ కనబరిచి, జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు. ఈ కార్యక్రమంలో చిట్యాల, చిన్నకాపర్తి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులురాధిక, బాలయ్యలు, ఫోరం జిల్లా బాధ్యులుడి.స్వామి, వి.రామ్ భూపాల్, జి.రామిరెడ్డి, దాసరి శ్రీరాములు, జి. రవీందర్‌రెడ్డి, ఎం. శ్రీనివాసులు, అ ్రఫ్‌అలీ, సిహెచ్.నర్సి ంగ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే అసలు మందు, ముందుగా గుర్తిస్తే టిబి నివారణ సాధ్యమే



చింతలపాలెం డిసెంబర్ 17 ప్రభాతవార్త

అప్రమత్తతే అసలు మందు, ముందుగా గుర్తిస్తే టి.బి నివారణ సాధ్యమేనని హెల్త్ సూపర్‌వైజర్ సిహెచ్.రాజ్‌కు మార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చి ంత్రియాల గ్రామంలో టిబి.వ్యాధిని గుర్తించి మెరుగైన చికిత్సలుఅందించుటకు సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరిసర గ్రామాలలో 15 రోజులు సర్వే చేస్తామనా ్నరు. సరైన సమయంలో పరీక్షలు చేయించుకొని ప్రభుత్వం అందిస్తున్న మందులు సకాలంలో వాడితే టిబి. తప్పక నయమవు తుందనా ్నరు. ప్రతి ఒక్కరు టి.బి పట్ల అప్రమత్తంగా ఉంటూ టి.బి.నివారణకు కృషి చేయాలన్నారు. ఈకార్య క్రమ ంలో సూపర్‌వైజర్ బందె రాములు, ఏఎన్ఎంలు గోవిందమ్మ, సుజాత, ఆశావర ్కర్లు, వాలంటీర్లు తదితరులున్నారు.

# యువజన సంఘాల నుండి దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ కలెక్టరేట్,17డిసెంబర్,ప్రభాతవార్త:

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూయువ కేంద్రం నల్లగొండ వారి ఆధ్వర్యంలో క్రీడాసామాగ్రి పంపిణి కొరకు నెహ్రూ యువకేంద్రంలో అనుసంధానమైన యువజన సంఘాలు, మహిళామండలిల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువకేంద్రం అధికారి ప్రవీణ్ సింగ్ శనివారంఒక ప్రటనలో తెలిపారు. ఈ నెల 31లోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తులను పరిశీలించి యువజన సంఘాలు, మహిళామండలిలకు క్రీడా సమాగ్రి ఇవ్వనున్నట్లు తెలిపారు. 2021,22 సంవత్సరంలలో క్రీడా సామాగ్రీ తీసుకున్న వారు యువజన సంఘాలు, మహిళామండలివారు అనర్హులని తెలిపారు. వివరాలకోసం నెహ్రూ యువకేంద్రం కార్యాలయంలో లేదా 9052798602 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలలని కోరారు.

# బాలకార్మిక నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి



చండూరుటౌన్,17డిసెంబర్,ప్రభాతవార్త:

బాలకార్మిక నిర్మూలన వ్యవస్థకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఇడికుడ గ్రామ సర్పంచ్ నల్ల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం ఆయన గ్రామ పంచాయితీ ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ చిన్నపిల్లలను పనిలోపెట్టుకోవద్దని సూచించారు. బాల్యవివాహాలు ని ర్మూలించాలని, 18సంవత్సరాలు నిండిన తరువాతనే పిల్లలకు వి వా హా లుచేయాలని అన్నారు. దీనికి సంబందించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సర్పంచును బాలబాలికల సంరక్షణ కమిటి చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గ్రామస్తులు, యువకులు, మహిళాసంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.